

మనం
నల్లగొండ
సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
గురువారం । 3 । ఆగస్టు । 2023 । పేజీలు : 6


## మంత్రికి వినతి పత్రాన్ని అందజేసిన మార్కెట్ సిబ్బంది



**సూర్యాపేట టౌన్ ఆగస్టు 02 మనం న్యూస్:** జిల్లాలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయ ఔట్‌సోర్సింగ్ సిబ్బంది బుధవారం రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డిని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... గత 20 సంవత్సరాలుగా తాము మార్కెట్‌లో ఔట్ సోర్సింగ్ పద్ధతిన సెక్యూరిటీ, వాచ్‌మెన్, అటెండర్లుగా విధులు నిర్వహిస్తున్నామని, ప్రభుత్వం తమను ఎలాగైనా పర్మినెంట్ చేసి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, ఉద్యోగ భద్రత కల్పించాలని మంత్రికి వినతి పత్రాన్ని అందజేసినట్లు పేర్కొన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఔట్‌సోర్సింగ్ అసోసియేషన్ కార్యదర్శి నామ సైదులు, నోమలు వెంకటయ్య, దోమల వెంకటరమణయ్య, యాదయ్య, శ్రీనివాస్, హుస్సేన్, నరసింహ, రాము, ఉపేందర్, ఎల్క సైదులు, భాగ్యమ్మ, చిన్ని, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# అభ్యర్థి కోసం.. బీఎస్పీ పార్టీ.. అన్వేషణ..?



- అధికార పార్టీలో కొనసాగుతున్న బడుగు వర్గాల నేతలపై కన్ను
- ఇప్పటికే.. ఒకరిద్దరిపై.. ప్రత్యేక దృష్టి సారించినట్లు సమాచార
- బరిలో నిలిచే నేతకోసం వెతుకులాటలో నాయకులు
- సూర్యాపేట సెగ్మెంట్‌లో జెండా ఎగురవేసే ప్రయత్నంలో అడుగులు
- బిఆర్ఎస్ పార్టీలో ఒక నేతకు..గాలం..?

**సూర్యాపేట ఆగస్టు 02 మనం ప్రతినిధి:** బడుగు బలహీన వర్గాలున్న సూర్యాపేట అసెంబ్లీ సెగ్మెంట్.... బహుజన సమాజ్‌వాది పార్టీ(బిఎస్పీ) దృష్టి సారించినట్లు తెలుస్తుంది...... ఈ నియోజకవర్గంలో సూమారు 53 శాతం బడుగు బలహీన వర్గాల ఓట్లు ఉండటంతో ఆ పార్టీ రాష్ట్ర ముఖ్య నేత ..... ఆర్ఎస్ ప్రవీణ్‌కూమార్ ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించినట్లు సమాచారం.... నియోజక వర్గంలో గెలిచే గుర్రాన్ని గుర్తించేందుకు ఆ పార్టీ రాష్ట్ర నేతలున్నట్లు విశ్వసనీయ సమాచారం...... ఇప్పటికే పేట సెగ్మెంట్‌లోని అధికార బిఆర్ఎస్ పార్టీతో పాటు..... ఇతర పార్టీల్లో సూదీర్ఘకాలం కొనసాగుతూ బడుగుబలహీన నేతగా గుర్తింపు పొందిన అభ్యర్థులను వెతికే పనిలో నిమగ్నమయ్యారు..... దీనిలో భాగంగానే రాష్ట్ర నేత ఈ సెగ్మెంట్‌పై పోకస్ పెట్టినట్లు ఆ దిశగా గాలం వేస్తున్నట్లు బోగట్టా..... వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఇతర పార్టీలతో మైత్రీ కుదిరితే సూర్యాపేట అసెంబ్లీ సెగ్మెంట్‌నుండి బహుజన సమాజ్‌వాది పార్టీ బిసి నేతను బరీలో దింపుతామని పలు సందర్భాలలో ప్రస్తావించిన సందర్భాలు లేకపోలేదు...... ప్రధానంగా



అధికార పార్టీలోని కీలకంగా వ్యవహరిస్తున్న ఒక బిసి నేతను బరిలో దిప్పేందుకు ఉవ్విళ్లు ఊరుతున్నట్లు తెలుస్తుంది...... కానీ ఆ నేత బరిలో నిలువాలా వద్ద అనే సంగ్ధింతో కొట్టుమిట్టాడుతున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం....... సామాన్య కార్యకర్తనుండి అంచెలంచెలుగా ఎదిగి తనకంటు ప్రత్యేక స్థానం ఏర్పచుకున్న అధికార పార్టీలో కొనసాగుతున్న...

2లో...

## భూసేకరణ పనులను వేగవంతం చేయాలి: కలెక్టర్



**సూర్యాపేట ఆగస్టు 02 మనం ప్రతినిధి:** భూసేకరణ పనులను జిల్లా వ్యాప్తంగా వేగవంతం చేయాలని కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ కార్యలయంలోని తన చాంబర్‌లో దేవాదలు ప్రాజెక్ట్‌కు 06 కాలువల కొరకు రైతుల వద్దనుండి భూసేకరణ కొరకై రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...... సూర్యాపేట జిల్లాలోని తిరుమలగిరిలోని 5 గ్రామాలు, మాలిపురం, నందపురం, అనంతారం, తొండ, తిరుమలగిరి గ్రామాలలో 204 ఎకరాల భూసేకరణ కొరకు అధికారులతో చర్చించి, పనులను త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అధనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, ఆర్‌డిఓ వీరబ్రహ్మచారి, ఇరిగేషన్ ఎస్సీ సుదీర్, ఈఈ ప్రవీణ్, ఎమ్మార్వో రమణరెడ్డి, సూపరిండెంట్ హేమమాలిని, తదితరులు పాల్గొన్నారు.

**ప్రజావాణి నమోదు రిజిస్ట్రర్‌ను తనిఖీ చేసిన కలెక్టర్**

ప్రతి సోమవారం నిర్వహించే గ్రివెన్స్‌డేలో నమోదు అయిన ధరఖాస్తులకు సంబంధించి జిల్లా గ్రామీణ అభివృద్ధి కార్యాలయంలో ఆకస్మీకంగా కలెక్టర్ బుధవారం రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రజావాణిలో పెన్షన్‌లపై అందిన ధరఖాస్తుల పై అధికారులు తీసుకుంటున్న చర్యలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం పిర్యాధు నమోదు రిజిస్ట్రర్‌ను పరిశీలించి మండలాలవారిగా ధరఖాస్తు వివరాలు, వాటిపై పిడిని వివరణ కొరగా ఇప్పటికే మండలాలవారిగా ఎంపిడిఓలకు పంపించడం జరిగిందన్నారు.

## ఎన్నికల హామీల అమల్లో ఎమ్మెల్యే విఫలం: ఆర్ఎస్ ప్రవీణ్



**తిరుమలగిరి ఆగస్టు 02 మనం న్యూస్:** గత ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన గెలిచిన ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కూమార్ నియోజకవర్గానికి ఇచ్చిన హామీలు అమలుకాలేదని బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కూమార్ అన్నారు. బుధవారం పట్టణంలోని బాబు జగ్జీవన్‌రామ్, డా. అంబేద్కర్ విగ్రహాలకు పూలవమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... స్థానిక ఎమ్మెల్యే గాదరి కిషోర్ ప్రభుత్వ డీగ్రీ కళాశాలను ఏర్పాటు చేస్తానని చెప్పి ఇప్పటివరకు అమలు చేయలేదని, బిక్కేరు వాగు, తాటిపాములు, అనంతారం తదితర గ్రామాలలో ఇసుక దందా కొనసాగుతుందని, దీనిని ఆపడానికి పట్టించుకునే నాధుడే లేదని విమర్శించారు. ఎమ్మెల్యే, మంత్రి, ముఖ్యమంత్రి కనుసన్నల్లోనే ఈ దందా కొనసాగుతుందని పోలీసులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని, వారు తలుచుకుంటే ఇసుక దందా ఆగుతుందని గుర్తు చేశారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యే అనుచరులు పట్టపగలు అడ్వకేట్ యుగేంధర్‌పై దాడి చేస్తే దోషులను శిక్షించకుండా, పిట్టి కేసు పెట్టి వదిలేశారని, దీంతోపాటు ఇదే గ్యాంగ్ ఫణిగిరిలో వృద్ధుని పై దాడి చేయడంతో వారం రోజులపాటు చికిత్సపొంది మృతి చెందాడని తెలిపారు. ఇసుక దందాలున్న గులాబి నాయకులు కిందనుండి పై స్థాయి వరకు వాటాలు అందుతున్నాయని ఆరోపించారు. దళారులు ఫేక్ ఇన్వాస్‌లు సృష్టించి దళితులకు అందవల్సిన రూ. 10 లక్షలలో వారికి రూ. 5 లక్షలే ముట్టజెప్పి మిగిలిన డబ్బును కాజేశారని పేర్కొన్నారు. దీనిపై విజిలేన్స్, ఎన్‌ఫోర్స్ మెంట్ అధికారులు విచారణ జరిపి దోచుకున్న వారిపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 30వేల ఎకరాల అసైన్డ్ భూములను సిఎం కేసిఆర్ గుంజుకున్నాడని, దానిని రియల్‌ఎస్టేట్ వ్యాపారులకు అతి తక్కువ ధరకు కట్ట బెట్టడంతో వేలాది కోట్ల రూపాయలు ముఖ్యమంత్రి దండుకున్నారని ఆరోపించారు. యాదాద్రి జిల్లాలో కాందీశుకుల భూములను 400 ఎకరాలపై కన్నేసి మంత్రి ఎమ్మెల్యేల నుండి ఆ భూములను కాపాడాలని

# అభ్యర్థి కోసం... బీఎస్పీ పార్టీ..... అన్వేషణ....?

(మొదటి పేజీ తరువాయి)

ఆ నేతను...... ఎలాగైనా ఒప్పించి తమ అభ్యర్థిగా బరిలోకి దించాలనే ప్రయత్నాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి...... విషయమేమిటంటే బలహీనవర్గాలకు చెందిన నేతకు అటు అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీలతోనే కాకుండా ప్రజాసంఘాలు...... ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాల నాయకులు ఆయనతో సన్నిహితంగా ఉండటం కూడా బిఎస్పీ పార్టీ గ్రహించి నేతను ఎలాగైనా ఒప్పించాలనే ఆపసోపాలు పడుతున్నట్లు కొందరు నాయకులు గుసగుసలాడుకుంటున్నారు....... ఇప్పటివరకు సూర్యాపేట అసెంబ్లీ సెగ్మెంట్ ఏర్పడిన నాటినుండి 1952 నుండి 2018 వరకు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం ఒక్కసారి మాత్రమే అప్పటి కమ్యూనిస్టు యోధుడు ధర్మభిక్షం ఎమ్మెల్యేగా గెలిచి శాసన సభలో అడుగు పెట్టారు...... ఆ నాటి నుండి ఇప్పటివరకు ఎస్సీ రిజర్వుడుతో పాటు జనరల్ స్థానానికి కేటాయించిన ఈ సెగ్మెంట్‌లో బిసి నేత ఎవరు విజయం సాధించలేదు..... ఇటివల కాలంలో బిసీలకు గుర్తింపు పొందిన పార్టీలలో తగిన ప్రధాన్యత దక్కడంలేదనే ఆవేధన తరుచు ఆయా పార్టీల నాయక మదిని తొలుస్తుంది..... కొంతమంది నేతలు ప్రతిసారి అసెంబ్లీ ఎన్నికల ముందు.... బిసిలకు ప్రాతినిధ్యం దక్కాలని అడపదడప ప్రయత్నాలు చేసి చివరిలో అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఆయా పార్టీల నుండి బరిలో నిలిచే అభ్యర్థుల విజయం కోసం పని చేయడం ఆనవాయితిగా వస్తుంది..... కానీ నేడు ఆ పరిస్థితిని కొనసాగించకుండా ఎలాగైనా బడుగుబలహీన వర్గాలకు చెందిన నేతను రంగంలోకి దించేందుకు బిసి నాయకులు ఉవ్విళ్లురుతున్నారు...... ఇప్పటికే ఆయా పార్టీలలో ఉన్న బిసి నేతలు పార్టీలకు అతీతంగా రహస్యంగా మంతనాలు జరుపుతున్నారు..... దీంతో పాటు కలిసొచ్చే ప్రజా సంఘాలు ఎస్సీ, ఎస్టీ నేతలను మచ్చిక చేసుకునే పనిలో నిమగ్నమయ్యారని కొందరు బిసి వర్గాలకు చెందిన నేతలే వారి సన్నిహితుల వద్ద ప్రస్తావిస్తున్నారు....... ఇదిలా ఉండగా గుర్తింపు పొందిన పార్టీలలో కొనసాగుతున్న కొంతమంది నేతలు లోపాయికారికంగా మద్దతు పలుతున్నారు....... మరి కొందరు బలహీన వర్గాల అభ్యర్థి బరిలో నిలిచుంటే గెలుపోటముల బేరీజును వేసుకుంటు తమ మద్దతు ప్రకటిస్తామంటు చెబుతున్నట్లు సమాచారం....... ఏదిఏమైనా బహుజన్ సమాజ్‌వాది పార్టీ తెరపైకి తీసుకువచ్చిన బడుగుబలహీన వర్గాల నినాదం సూర్యాపేట సెగ్మెంట్‌లో ఏ మేరకు ఫలితాన్ని ఇస్తుందో రాబోయే రోజుల్లో వేచిచూడాల్సిందేమరి.......

# గ్రామపంచాయితీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

## – సీపీఎం రాష్ట్ర కార్యవర్గసభ్యులు జూలకంటి రంగారెడ్డి





**హుజూర్‌నగర్/గరిడేపల్లి,ఆగస్టు2,మనంన్యూస్:** గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సీపీఎం రాష్ట్ర కమిటీసభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు జీపీ కార్మికుల రిలేనిరాహార దీక్షలకు బుధవారం 28వ రోజుకు చేరాయి ఈ దీక్షలకు సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు జూలకంటి రంగారెడ్డి మద్దతు తెలిపి మాట్లాడుతూ... జీపీ కార్మికుల గౌరవ వేతనం, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్కే. యాకూబ్, సత్యం కొండలు, రాజు, జానయ్య, గోపి,లింగమ్మ, కనకమ్మ, నాగమ్మ, నాగేంద్ర, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

**హుజూర్‌నగర్‌లో....** హుజూర్‌నగర్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని చేస్తున్న దీక్షలు బుధవారంకు 28వ రోజుకు చేరాయి. ఈ దీక్షలలో జీపీ కార్మికులతో కలిసి సీఐటీయూ నాయకులు దీక్షలలో పాల్గొని శీలం శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పోషనబోయిన హుస్సేన్ నిరసనలో పాల్గొని మాట్లాడుతూ.... గ్రామపంచాయితీ కార్మికులను దేవుళ్ళుగా కొనియాడిన ప్రభుత్వం ప్రస్తుతం గ్రామపంచాయితీ కార్మికులపై పని భారం పెంచుతూ కనీస వేతనం అమలు చేయడం లేదన్నారు. తక్షణమే పట్టణ ప్రజలకు అనుగుణంగా కార్మికులన్ని నియమించాలని, పెండింగ్ బిల్లులకు తక్షణమే నిధులు కేటాయించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, కార్మికులకు కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నేడు జీపీ కార్మికుల సమస్యల పరిష్కారానికై కలెక్టర్ కార్యాలయం ముట్టడిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ కార్మికులు అస్సాన్‌మియా, వెంకట్‌రెడ్డి, వీరస్వామి, మరియమ్మ, కొప్పుల, లాజర్, కనకయ్య, మట్టయ్య, మేరమ్మ, రవి, సునీల్, సత్యనారాయణ, పుల్లయ్య, నాగరాజు, సైదులు, రంగారెడ్డి, పున్నయ్య, సైదులు, శ్రీను, నాగమణి, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, నవీన్, సైదులు, రామయ్య, మరియమ్మ, కాటయ్య, రవి, రామారావు, శ్రీనివాస్‌రెడ్డి, శాంతయ్య, నాగేశ్వర్‌రావు, భూపాల్, రత్నం, రాములు, ఇందిరమ్మ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# జనచైతన్య ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదానం

**హుజూర్‌నగర్,ఆగస్టు2,మనంన్యూస్:** పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో పేషెంట్‌కు ఒ పాజిటీవ్ రక్తం అత్యవసరం కాగా బుధవారం జనచైతన్య ట్రస్ట్ నిర్వహకులు వంశీ, పారా సాయి, శివశంకర్‌లకు తెలుపగా తక్షణమే స్పందిచి బ్లడ్‌డోనర్ జయంత్‌తో మాట్లాడి హస్పిటల్ వద్దకు వెళ్ళి ఒ పాజిటివ్ రక్తదానం చేయడం జరిగింది. జనచైతన్య ట్రస్ట్ తరుపున 3వ సారి రక్తదానం చేయడం పట్ల ట్రస్ట్ సభ్యులు జయంత్‌ను అభినందించారు. ఈ సందర్భంగా జనచైతన్య ట్రస్ట్ నిర్వహకులు పినపారాళ్ళ వంశీ, సాయి, శివశంకర్‌లు వ మాట్లాడుతూ... రక్తదానం ప్రాణదానంతో సమానామని, ప్రతివ్యక్తి సంవత్సరానికి 3సార్లు రక్తదానం చేయవచ్చు అన్నారు. రక్తం అవసరం ఉన్న వారికి జనచైతన్య బ్లడ్ డోనేషన్ టీం అన్ని వేళల అందుబాటులో ఉంటుందని తెలిపారు. ప్రతిఒక్కరూ రక్తందానం చేయాలని కోరారు.



# తల్లిపాల వారోత్సవాలు విజయవంతం చేయాలి



**హుజూర్‌నగర్/మఠంపల్లి,ఆగస్టు2,మనంన్యూస్:** ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) యునిసెఫ్ సంయుక్తంగా ఆగస్టు మొదటి వారంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు సందర్భంగా బుధవారం మండల కేంద్రంలోని ఎంపీపీ కార్యాలయంలో తల్లిపాల వారోత్సవాలుపై అవగాహణ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ మాట్లాడుతూ... అప్పుడే పుట్టిన పిల్లలకు ముర్రుపాలు, 6ననెలల వరకు తల్లిపాలు తప్పనిసరిగా అందించాలన్నారు. కాబోయే తల్లుల్లో సమాజంలో తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్గించడమే ఈ వార్సోవాల ముఖ్య ఉద్దేశ్యం. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శాంతకుమారి, ఎంపీవో లావణ్య, సీడీపీవో విజయలక్ష్మి, సీహెచ్‌వో పద్మ, ఎపీఎం సౌజన్య, సీసీ పరిమళ, అంగన్వాడీ టీచర్లు, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.




**మఠంపల్లిలో....** మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలపై నిర్వహించిన అవగాహణ సదస్సులో ఎంపీపీ ముడావత్ పార్వతి కొండనాయక్, జెడ్పీటీసీ బానోత్ జనగ్‌నాయక్‌లు పాల్గొని మాట్లాడుతూ... తల్లిపాలు అమృతంతో సమానం అని తల్లిపాలతో తల్లిబిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని, గర్భిణీలకు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహణ కల్పించారు. ఈ కార్యక్రమంలోఎంపీడీవో జానకిరాములు, ఎంపీవో ఆంజనేయులు, ప్రత్యేకాధికారి సంధ్యారాణి, ఎంపీఎం సౌజన్య, అంగన్వాడీ సూపర్‌వైజర్లు వసంత, లక్ష్మి, నిర్మళ, పంచాయితీకార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశ మహిళలకు క్షమాపణ చెప్పి మోడి రాజీనామా చేయాలి



**నడిగూడెం, ఆగస్టు02(మనం న్యూస్):**
భారతదేశంలో ఉన్న మహిళలందరికి దేశ ప్రధాని నరేంద్రమోడి క్షమాపణ చెప్పి తన పదవికి రాజీనామా చేయాలని భారత జాతీయ మహిళా సమైక్య ఎన్ఎఫ్ఐడబ్ల్యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తెల సృజన అన్నారు. బుధవారం మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్రమోడి ప్రభుత్వం వచ్చిన దగ్గర నుండి మహిళలపైన దారుణంగా దాడులు అత్యాచారులు మానభంగాలు కిడ్నాప్ వంటి ఘోర సంఘటనలు జరుగుతున్నాయని లక్షల మంది మహిళలు అతి కిరాతకంగా చంపబడుతూ కిడ్నాప్‌లకు గురవుతున్నారని తెలిపారు. దేశాన్ని ఒక్కసారిగా కుదిపేసిన మణిపూర్ సంఘటన చాలా బాధాకరమని 80 రోజుల నుండి అక్కడ హింసలు దాడులు చంపుకోవడాలు జరగుతుంటే నరేంద్రమోడి విదేశాలు తిరుగుతూ పదవులు అనుభవిస్తున్నాడని తెలిపారు. మణిపూర్ సంఘటనలో ముఖ్యమంత్రి ప్రభుత్వ అధికారులు ఎమ్మెల్యేలు అల్లరి మూకలను ప్రోత్సహించి దాడులు ప్రేరేపించారన్నారు. ఈకార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కార్యదర్శి దేవారం మల్లీశ్వరి, జిల్లా సహాయ కార్యదర్శి సాతులూరు అలివేలు, జిల్లా కౌన్సిల్ సంతు అంజమ్మ ఉన్నారు.

# తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పకుండా ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలి

**– జిల్లా కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి**



**భువనగిరి, ఆగస్టు 2 (మనం న్యూస్):**ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరముల లోపు వయసు గల పిల్లలకు తల్లిదండ్రులు ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలని జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి కోరారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పిల్లలలో రక్తహీనత తగ్గించడానికి జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని జిల్లాలో మొదటి రౌండులో ఈ నెల 3వ తేదీ గురువారం నాడు నిర్వహించడం జరుగుతుందని, ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాల వయసు గల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలని ఆయన కోరారు. పిల్లలలో నులి పురుగులు ఆహారం కోసం తినేస్తాయని, తద్వారా పిల్లలలో రక్తహీనత, పేలవమైన పోషణ, పెరుగుదల కుంటుపడతాయని, తల్లిదండ్రులు తప్పనిసరిగా తమ పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలని తెలిపారు. ఈనెల 3 వ తేదీన జిల్లాలోని అన్ని అంగన్వాడీలు, ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలలు, కాలేజీలు, వృత్తి విద్యా కాలేజీలలో ఒకటి నుండి 19 సంవత్సరముల వయస్సు కలిగిన ఒక లక్షా 72 వేల 285 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయడానికి అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. 3 వ తేదీన ఎవరైనా మాత్రలు వేసుకోని వారు ఉంటే మాపస్ రౌండ్ లో తిరిగి ఈనెల 10 వ తేదీన వేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 21 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 901 అంగన్వాడీ కేంద్రాలు, 737 ప్రభుత్వ పాఠశాలలు, 157 ప్రైవేట్ పాఠశాలలు, 29 జూనియర్ కాలేజీలు, 28 ప్రైవేట్ కాలేజీలు, 3 టెక్నికల్ కాలేజీలు, 2 ఒకేషనల్ కాలేజీలలో పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయడం జరుగుతుందని తెలియజేస్తూ, తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ పిల్లలలో నులిపురుగుల నివారణకు సహకరించాలని కోరారు.

# కేసీఆర్ కనుసన్నల్లోనే అసైండ్ భూముల అమ్మకం

## ప్రభుత్వ భూములను కాపాడినందుకే యాదాద్రి కలెక్టర్ బదిలీ
## బీఆర్ఎస్ పాలనలో భూదందాలు, భూ మాఫియా



**జాజిరెడ్డిగూడెం, ఆగస్టు02(మనం న్యూస్):** ముఖ్యమంత్రి కేసీఆర్ కనుసన్నల్లోనే పేదల అసైండ్ భూములను ప్రభుత్వం వేలం వేస్తుందని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్ అన్నారు. జాజిరెడ్డిగూడెంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో భూదందాలు, భూ మాఫీయా ఎక్కువైందన్నారు. ధరణి పేరుతో పేదల అసైన్డ్ భూములను నిషేదిత జాబితాలో నమోదు చేసి వేల ఎకరాల భూములను ప్రైవేట్ కంపెనీలకు అమ్ముతున్నారన్నారు. బుద్వేల్‌లో వేసేల్లా కంపెనీకి వందల ఎకరాల భూములు ఎక్కడివని ప్రశ్నించారు. సెక్రా కంపెనీకి 10వేల ఎకరాల భూమి ఎక్కడి నుండి వచ్చిందో ప్రభుత్వం సమాదానం చెప్పాలన్నారు. బీఆర్ఎస్ మంత్రి, ఎమ్మెల్యేల ఒత్తిడికి తలొగ్గకుండా ప్రభుత్వ భూములను కాపాడినందుకే యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిని ప్రభుత్వం బదిలీ చేసిందన్నారు. నిజాయతీ గల కలెక్టర్లకు రక్షణ కల్పిచడంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పూర్తిగా విఫలమైరన్నారు. రిటైర్డ్ ఐఏఎస్‌లకు కాలత పదువులు ఇచ్చి రహస్య జీవీలతో వేల ఎకరాల భూములను బినామీ కంపెనీలకు అప్పగించి దోపిడికి పాల్పడుతున్నారని ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా పేదలకు ఆసైన్డ్ భూములను ప్రభుత్వం బలవంతంగా గుంజుకొని పల్లె ప్రకృతి వనం, క్రీడా మైదానాలు, వైకుంఠదామాలకు కేటాయింస్తుందన్నారు. వచ్చే ఎన్నికల్లో ఆదిపత్య దోపిడి పార్టీలను ఓడించి బీఎస్పీని గెలిపించాలన్నారు. ఈసమావేశంలో జిల్లా అధ్యక్షుడు బుడిగ మల్లేష్, జాజిరెడ్డిగూడెం మండల అధ్యక్షుడు చెరుకుపల్లి లక్ష్మణ్, నాయకులు దాసరి శ్రీను, నకిరేకంటి వెంకన్న, కిషన్, సరిత, నియోజకవర్గ అధ్యక్షుడు మల్లెపాక వెంకటేష్, మహిళా కన్వీనర్ మరికం మనిషా, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన ఎమ్మెల్యే



**మిర్యాలగూడ జులై 02 (మనం న్యూస్) :** నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధి కి నిధులివ్వాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు కోరారు. ఈ మేరకు బుధవారం రాష్ట్టరోడ్డు రవాణా శాఖా మంత్రి వేముల ప్రశాంతరెడ్డిని హైదరాబాద్ లో కలిసి కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాలకు నియోజకవర్గ పరిధిలో దెబ్బతిన్న రహదారులతో పాటు పెండింగ్ రహదారుల అభివృద్ధికి నిధుల తోడ్పాటు అందించాల్సిందిగా మంత్రిని కోరినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

**ఆత్మకూర్(ఎస్, ఆగస్టు02(మనం న్యూస్):** వ్యవసాయశాఖ 6వ విడత రైతు భీమా పథకానికి కొత్తగా పట్టాదారు పాసుపుస్తకం వచ్చిన రైతులు, పట్టా పుస్తకం వచ్చి ఇంతక ముందు దరఖాస్తు చేసుకొని రైతులు రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ అధికారి దివ్య బుధవారం ఒక ప్రకటనలో కోరారు. దరఖాస్తుకు చివరి తేది 5ఆగస్టు2023 పట్టాదారు పాసు పుస్తకము లేదా దరణిలో డిజిటల్ సంతకం అయి 18 జూన్-2023వ తేది వరకు వచ్చిన రైతులు మాత్రమే ఈరైతు బీమాకి అర్హులని తెలిపారు.

## చెకప్ కు వచ్చిన గర్భిణీలకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలి

**– కలెక్టర్ ఆర్. వి. కర్ణన్**



**నాగార్జునసాగర్ ఆగస్టు2 మనం న్యూస్ :**నల్గొండ జిల్లా కలెక్టర్ ఆర్. వి. కర్ణన్ ఆదేశాల మేరకు ప్రతి మంగళవారం, శుక్రవారం ప్రైమరీ హెల్త్ సెంటర్లో చెకప్ కి వచ్చే గర్భిణీ స్త్రీ లకు అంగన్వాడీ సెంటర్ ల నుండి మధ్యాహ్నం భోజనాలు ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అందులో భాగంగా బుధవారం కమలనెహ్రూ హాస్పిటల్, నాగార్జున సాగర్ నందు హెల్త్ చెకప్ కి వచ్చిన గర్భిణీ లకు అంగన్వాడీ సెంటర్ లో మెను ప్రకారం అన్నం, ఆకుకూర పప్పు,ఉడికించిన గ్రుడ్లు అందించడం జరిగినది ఈ అవకాశాన్ని 20 మంది గర్భిణీలు వినియోగించుకోవడం జరిగింది. తరువాత డాక్టర్లు తల్లిపాల వారోత్సవాలు గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర టిఆర్ఎస్ నాయకులు బ్రహ్మ రెడ్డి ,డాక్టర్ నగేష్, సెక్రటర్ సూపర్ వైజర్ వెంకాయమ్మ, లింగయ్య, హెల్త్ అసిస్టెంట్ చారి, హెల్త్ అసిస్టెంట్, గంగా, ఏఎన్ఎం, నిర్మల, స్టాఫ్ నర్స్ పైలాన్ అంగన్వాడీ టీచర్లు హాజరు కావడం జరిగింది.

## తల్లిపాలు బిడ్డకు శ్రీరామరక్ష



**తిరుమలగిరి, ఆగస్టు02(మనం న్యూస్):** అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లి ముర్రుపాలు శ్రీరామరక్షని మున్సిపల్ ఛైర్‌పర్సన్ పోతరాజు రజనిరాజశేఖర్ అన్నారు. బుధవారం మున్సిపాలిటి కార్యాలయంలో మెప్మాస్త్రీ శిశు సంక్షేమశాఖ సౌజన్యంలో నిర్వహించిన పట్టన స్థాయి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశముల ప్రకారము ఈనెల 1నుండి 7వ తారీకు వరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఇందులో మహిళా శిశు సంక్షేమశాఖ, ఆరోగ్యశాఖ, పురపాలక పరిపాలన శాఖ సంయుక్తంగా ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పట్టణంలోని మెప్మా రిసోర్స్ పర్సన్లు , ఆర్‌పిలు స్వయం సహాయక సంఘాల సభ్యులకు అవగాహన కల్పించాలని చెప్పారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ దండు శ్రీను, ఎంపీడీవో ఉమేష్‌చారి, ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం డాక్టర్ మల్లెల వందన, సీహెచ్‌వో బిచ్చునాయక్, మెప్మా ఎడిఎంసి రేణుక, మున్సిపల్ మేనేజర్ బుచ్చిబాబు, సీపీఓ సాయిగీత, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కైరున్నిసా, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.ఈకార్యక్రమంలో డాక్టర్ సీహెచ్‌వో వందన, సీహెచ్‌వో బిచ్చునాయక్, ఏపీఎం సైదయ్య, సీపీవో లక్ష్మి, సీసీలు విజయలక్ష్మి, యాదయ్య, వివోఏలు, సంఘబంధ అధ్యక్షులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అభ్యాసన సామర్థ్యం పెంచాలి



**తిరుమలగిరి, ఆగస్టు02(మనం న్యూస్):** ఉపాధ్యాయులు పాఠశాలల్లోని విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాన్ని పెంపొందించాలని జిల్లా విద్యాశాఖ అధికారి కె. అశోక్ అన్నారు.బుధవారం మండల వనరుల కేంద్రంలో మౌలిక బాష గణిత శాస్త్ర అభివృద్ధి తొలిమెట్టుపై ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలని ప్రతి ఉపాధ్యాయులు అంకితబావంతో పనిచేయాలని చెప్పారు. శిక్షణలో నేర్చుకున్న విషయాలు విద్యార్థులకు అర్దమయ్యే విధంగా నేర్పించాలని సూచించారు. మన ఊరు మనబడి కింద మంజూరైన పాఠశాలలను పరిశీలించి ఆయా పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. ఆయన వెంట ఎంఈఓ ఐ. శాంతయ్య, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు కె. అశోక్‌రెడ్డి, శ్రావణ్‌కుమార్, జి.అశోక్, ఆర్పీలు, కె. అశోక్‌రెడ్డి, బ్రహ్మం, డీఆర్పీలు కమల, ప్రశాంతి,స్రవంతి ఉన్నారు.

## తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కారం



**జాజిరెడ్డిగూడెం, ఆగస్టు02 (మనం న్యూస్):** తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కార మని జాజిరెడ్డిగూడెం ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మి నర్సయ్యయాదవ్, జడ్పీటీసీ దావుల వీర ప్రసాద్ యాదవ్ అన్నారు. బుధవారం అర్వపల్లి మండల పరిషత్ కార్యాలయంలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈనెల 01 నుండి 7వరకు ప్రపంచ తల్లి పాల వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆనంతరం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో తహసిల్దార్ యాదగిరిరెడ్డి, ఎంపీవో సందీప్‌కుమార్, సీహెచ్‌వో చరణ్‌నాయక్, సీహెచ్‌వో అనిత, ఏపీఎం మల్లేష్, వీబీకేలు, ఆశకార్యకర్తలు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ టీచర్స్, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## యాదాద్రి లక్ష్మి నరసింహునీ సన్నిధిలో బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం

**యాదగిరిగుట్ట,ఆగస్టు 2 (మనం న్యూస్):** శ్రీ యాదాద్రి లక్ష్మి నరసింహని సన్నిధి లో మధురానుభూతి ఇచ్చిందని రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు అన్నారు.తమ ఇలవేల్పు అయిన స్వామివారిని దర్శించుకుని వారి పరమ పవిత్రమైన సన్నిధిలో గడిపే అవకాశం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాను అని ఆయన పేర్కొన్నారు. బుధవారం యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి వారి నీ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణశిల తో యాదాద్రిని పునర్నిర్మానం చేసిన సీఎం కేసీఆర్ చరిత్రలో సువర్ణ అధ్యాయాన్ని లిఖించుకున్నారు అని అన్నారు. ఆధునిక భారతదేశ చరిత్రలో ప్రభుత్వమే ఇంతటి మహాకార్యం తలపెట్టడం ఎక్కడ జరగలేదు అని అన్నారు. గత నెల రెండవ తేదీ నుండి 25 తేదీ వరకు , డాక్టర్ వకుళాభరణం అమెరికా పర్యటించి వచ్చిన విషయం తెలిసిందే. అక్కడ జరిగిన తానా మహాసభలలో ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ఈ ఏడాదికి గాను తానా డాక్టర్ వ కలాభరణం కు మహాత్మ జ్యోతిరావు పూలే పురస్కారం అందజేశారు. కొద్దిరోజుల క్రితం స్వరాష్ట్రం చేరుకున్న డాక్టర్ వకుళాభరణం స్వామివారిని దర్శించుకున్నారు. ఆయన రాక సందర్భంగా జిల్లా పరిపాలన అధికారులు ఆర్డీఓ అమరేందర్ , జిల్లా బీసీ సంక్షేమ అధికారి యాదయ్య , రెవెన్యూ అధికారులు ప్రత్యేకంగా ఏర్పాట్లను చేశారు. దర్శనం సందర్భంగా ఆలయ సూపరింటెంట్ రాజన్ బాబు ఆధ్వర్యంలో అర్చక స్వాములు, వేద పండితులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేసి వేద ఆశీర్వచనం ఇచ్చారు. ఈ సందర్భంగా చైర్మన్ దంపతులు స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించి మొక్కులు చెల్లించారు.



## జనవరి మాసంలో దరఖాస్తు చేసుకున్న మైనార్టీలకు రూ లక్ష సాయం

### – మైనార్టీ యువజన నాయకులు ఫిరోజ్



**నల్గొండ ఆగస్టు 2( మనం న్యూస్ ) :** ఈ ఏడు జనవరి మాసంలో దరఖాస్తు చేసుకున్న ముస్లిం మైనార్టీ ప్రజలకు,రూ లక్ష సహాయం ప్రభుత్వం నుంచి అందుతుందని జిల్లా మైనార్టీ యువజన సంఘం నాయకులు ఫిరోజ్ తెలిపారు. ప్రస్తుతం క్రిస్టియన్ మైనార్టీలు దరఖాస్తు చేసుకోవాలని మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ తెలిపినట్లు అయినా పేర్కొన్నారు.కొంత మంది ముస్లిం మైనార్టీలు తెలియక దరఖాస్తు చేసుకోవడానికి సిద్ధమవుతున్నారని,ఆదాయ,కులం సర్టిఫికెట్ల కోసం తహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతూ తమ విలువైన సమయాన్ని వృధా చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి వెలువడే విధి విధానాలు తెలుసుకోవాలని సూచించారు. ముందుగా దరఖాస్తు చేసుకున్న వాళ్లకి సాయం అందాక, తర్వాత దరఖాస్తు చేసుకున్న వాళ్లకి రూ లక్ష సాయం అందుతుందని ఫిరోజ్ తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో ఐదుగురికి,మండల, గ్రామాలలో ముగ్గురికి చొప్పున ప్రభుత్వం నుంచి సాయం అందుతుందని ఆయన పేర్కొన్నారు.వార్డ్ పరిధిలో వందల మంది దరఖాస్తు చేసుకున్న 5 మంది కన్నా ఎక్కువ రూ లక్ష సాయం అందదని ఆయన అభిప్రాయపడ్డారు.

## చిట్యాల నూతన తహసిల్దారుగా దశరథ



**చిట్యాల, ఆగస్టు 2(మనం న్యూస్ ):** చిట్యాల మండలం నూతన తహసీల్దారుగా దశరథ బుధవారం విధుల్లో చేరి బాధ్యతలు స్వీకరించడం జరిగింది. చిట్యాల మండలం కు బదిలీ అవ్వడం కంటే ముందుగా యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండలంలో పనిచేయడం జరిగింది.

## చండీయాగంలో పాల్గొన్న గొంగిడి దంపతులు

### – మూడవరోజు చండీయాగంలో సుదర్శన నరసింహ హోమం మహాలక్ష్మి

**యాదగిరిగుట్ట,ఆగస్టు 2 (మనం న్యూస్):** ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్రెడ్డి దంపతులు ఆలేరు నియోజకవర్గం అభ్యర్థి కోసం చేస్తున్న చండీయాగం మూడవ రోజుకు చేరింది. దంపతులు ఇరువురు చండీయాగంలో పాల్గొని పూజలను నిర్వహిస్తున్నారు.బుధవారం రోజున విష్ణుమూర్తి నక్షత్రమైన శ్రవణ నక్షత్రాన్ని పురస్కరించుకుని లక్ష్మీనారాయణ సంపుటిత సుదర్శన హోమం, మహాలక్ష్మీ సంపుటిత చండీయాగం 2 వేల తామరపూలతో పెరుగు, తేనె, నెయ్యి, తెల్లావాలతో చేయడం జరిగినది, సాయంత్రం కైలాస యంత్రార్చన, సహస్రలింగార్చన, దీపార్చన, విశేషముగా కాళీ, ఛిన్నమస్త,తార, రాజశ్యామలా,త్రిపుర సుందరి, కమల,భువనేశ్వరి, ధూమావతి,భైరవి, బగళాముఖి అను పది అమ్మవార్లకు విశేష పూజాకార్యక్రమం జరిగినది. శివకేశవులకు భేదము లేదు అనునట్లు ఏక కాలంలో బుధవారం రోజున లింగార్చన నారాయణార్చన గొంగిడి వారినిలయంలో కంచిపీఠ సిద్ధాంతి నిర్వహించడం జరిగినది.కార్యక్రమ అనంతరం 36 రకములైన వివిధ హారతులతో అమ్మవారిని అర్చించడం, తీర్థ ప్రసాద వినియోగం జరిగినది.





## శాంతి భద్రతల పరిరక్షణకు కృషి: సూర్యాపేట అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు



**చింతపల్లి ఆగస్టు 2( మనం న్యూస్):** శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక కృషి చేస్తానని సూర్యాపేట అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు అన్నారు. నల్గొండ జిల్లా చింతపల్లి మండలం తక్కలపల్లి గ్రామానికి చెందిన ఎఫ్ ఆర్ సి చైర్మన్ మేతరీ యేసు హైదరాబాదులో నివాసంలో బుధవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ వ్యవస్థ పటిష్టంగా పనిచేస్తుందన్నారు.

## శ్రీ దేవానాయక్ స్వామి దేవాలయంలో హుండీ లెక్కింపు



**భువనగిరి ప్రతినిధి, ఆగస్టు 2 (మనం న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మల్లాపూర్ గ్రామంలో గల శ్రీ దేవా నాయక్ స్వామి దేవాలయం హుండీని బుధవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో లెక్కించడం జరిగింది. దేవాలయ కార్యనిర్వాహణ అధికారి నరేందర్ రెడ్డి సమక్షంలో హుండీని లెక్కించగా రూ. 1,95,951 వచ్చినట్లు, బంగారం వెండి రాలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిశీలకులు బి సుమతి, సహాయ కార్యదర్శి ఏడుకొండలు, పోలీసు సిబ్బంది ఎం సంతోష్, సిహెచ్ కిరణ్, మల్లాపురం వీఆర్ఏ కె శ్రీరాములు, అర్చకులు భీమానాయక్, జూనియర్ అసిస్టెంట్ వీరయ్య, సిహెచ్ నిత్యానందం, ఎన్ సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రేపు జరగబోయే శాసనసభ సమావేశంలో మొదటగా విద్యార్థుల సమస్యలను చర్చించి పరిష్కరించా

### – విద్యార్థి దశ నుండే విద్యార్థుల సమాజం పట్ల అవగాహన పెంచుకోవాలి – బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్దన్ గౌడ్

**నల్గొండ– ఆగస్టు 2( మనం న్యూస్ ) :** బుధవారం బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా కేంద్రంలో ఉన్న బిసి ఏ హాస్టల్లో బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో సంక్షేమ హాస్టల్లో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్దన్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రేపు జరగబోయే శాసనసభ సమావేశాలలో మొదటగా విద్యార్థుల సమస్యలను చర్చించి పరిష్కరించాలి బిసి సంక్షేమ వసతి గృహాలకు గురుకుల పాఠశాలలకు సొంతభవనాలు నియమించేందుకు నిధులు కేటాయించాలని ప్రైవేట్ యూనివర్సిటీలో చదివే విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ ని చెల్లించే విధంగా చట్టాన్ని తీసుకురావాలని కోరుతున్నాము అదేవిధంగా విద్యార్థులకు ప్రతినెల ఆరోగ్య పరీక్షలు చేపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం .విద్యార్థులు విద్యార్థి దశ నుండే సమాజం పట్ల అవగాహన చేసుకోవాలని అన్నారు వారి సమస్యల పరిష్కారం కోసం విద్యార్థి దశ నుండే ప్రశ్నించే తత్వాన్ని పోరాటం పట్టిమ పెంచుకోవాలి అన్నారు ఈరోజు విద్యార్థుల కోసం ఏ రాజకీయ పార్టీ కూడా ప్రశ్నించకపోవడం చాలా దుదుష్టకరం బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణ అన్నగారు నిరంతరం విద్యార్థుల కోసం అలుపెరుగని పోరాటం చేస్తూ ఉన్నారు ఈరోజు సంక్షేమ వసతి గృహాలైన గురుకుల పాఠశాలలైన ప్రభుత్వం మంజూరు చేసిందంటే ఆర్ కృష్ణన్న పోరాట ఫలితమే అందులో భాగంగా సంక్షేమ హాస్టల్లో బీసీ విద్యార్థి సంఘం కమిటీలు కూడా వేయడం జరుగుతుందన్నారు జిల్లా కేంద్రంలో ఉన్న అన్ని వసతి గృహాలకు సంక్షేమ కమిటీలు వేస్తామని అందులో భాగంగా ఈరోజు బీసీ ఏ హాస్టల్లో కమిటీని వేయడం జరిగింది హాస్టల్ అధ్యక్షుడిగా ఏ. వేణు, ఉపాధ్యక్షుడిగా కే. నాగరాజు, జనరల్ సెక్రెటరీగా కే .హరీష్ ,సెక్రటరీగా బి .ఉదయ శంకర్ ,కార్యదర్శిగా వి .అఖిల్ నీ నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కార్యంగ నరేష్ గౌడ్, బీసీ విద్యార్థి సంఘం నాయకులు కొంపల్లి రామన్న గౌడ్ ,మహేష్ ,కుమార్ సురేష్ పృధ్వీరాజ్ శంకర్ మణికంఠ ,రమేష్, రాఘవేంద్ర ,హరి శంకర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు



## కొరటికల్ గ్రామంలో సర్పంచ్ సత్తయ్య గౌడ్ ఆధ్వర్యంలో గ్రామసభ



**ఆత్మకూరు(ఎం), ఆగస్టు 2 (మనం న్యూస్) :** మండలం కోరటికల్ గ్రామంలో బుధవారం సర్పంచ్ కోల సత్తయ్య గౌడ్ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో చెరువు కట్టను సర్పంచ్ గండి పెట్టారని ముదిరాజ్ సంఘం వారు ఆరోపించిన విషయం లో నిజం లేదని గ్రామ ప్రజలు ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగింది. కోరటికల్ బస్టాండు వద్ద వరద ఉధృతి ఎక్కువగా ఉంటుంది కాబట్టి మూడు చోట్ల కల్వర్టులు కట్టడానికి ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగింది. వేముల వానికుంట (ఉమ్మరోని చెరువు) గురించి అక్కడి ఆయకట్టు రైతులు, మరియు మాదిగలు సర్పంచ్ కు, ఉప సర్పంచ్ కు, పంచాయతీ సెక్రటరీ కు గ్రామ సభ లో వినతి పత్రం ఇవ్వగా గ్రామ ప్రజలు ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగింది. నల్ల చెరువు నుంచి వేముల వాని కుంట (ఉమ్మరోని చెరువు) వరకు ఉన్న కాలువ మరమ్మతులు చేయాలని ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగింది. కురుమ సంఘం వారు వారి దారికి అడ్డంగా వలలు కొట్టారని గ్రామ సభ లో వినతి పత్రం ఇవ్వగా వాళ్ళకు వారి గొర్రెల దొడ్ల కాడికి వెళ్ళేదారిలో కట్టిన వలలు ముదిరాజ్ సంఘం వారు తీయాలని ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చిరబోయిన స్వామి యాదవ్, మాజీ సర్పంచ్ పెండెం పురుషోత్తం, వార్డు సభ్యులు చుంచు చంద్రయ్య, నరుకుడు బిందెల సైదులు , చిన్నం యాదగిరి, సయ్యద్ బిక్కు, చిన్నం ఇస్తారి, చుంచు శ్రీనివాస్, నరుకుడు బిందెల అంజయ్య, ఖమ్మం పాటి స్వామి గౌడ్, పంజాల రమేష్, శ్రీరాముల కృష్ణ హరి మహేశ్వరం మధుసూదన్, చుంచు సుభాష్, జోగు కిష్టయ్య, చుంచు రాజయ్య, బస్వ వీరాస్వామి, బస్వ రాములు, చుంచు వీరాస్వామి, చుంచు అంజయ్య, చుంచు నర్సయ్య, చుంచు యాదయ్య, బొంత మల్లయ్య, శివరాత్రి మహేష్, శివరాత్రి ఎల్లయ్య, కోల కిష్టయ్య, కట్టేకోల అంజయ్య, మామిడి రాంరెడ్డి, సోలిపురం నర్సిరెడ్డి, సయ్యద్ నజీర్, చిన్నం గౌరయ్య, నరుకుడు బిందెల ఇస్తారి, బోడ చంద్రమౌళి వలమాల నర్సింహ బెజ్జరబోయిన మురళి చామకూర ఉపేందర్, చామకూర పెంటయ్య, చామకూర నారాయణ, బూషి సాయి బాబా, ఏలిమినేటి పురుషోత్తం, జోగు లక్ష్మణ్, చుంచు ప్రశాంత్, గజ్జెల్లి ఎల్లయ్య, సయ్యద్ చాంద్ పాషా, జోగు యాదయ్య, సయ్యద్ ఘని, సయ్యద్ అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి భువనగిరి ప్రెస్ సొసైటీ నూతన కమిటీ కార్యవర్గం ఎన్నిక



**భువనగిరి, ఆగస్టు 2 (మనం న్యూస్):** భువనగిరి పట్టణంలోని బైపాస్ రోడ్డు అమృత గ్రాండ్ కన్వెన్షన్ హాల్లో ప్రెస్ సొసైటీ సమావేశం బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ప్రెస్ సొసైటీ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు గౌరవాధ్యక్షులుగా నీలా కిరణ్ కుమార్, అధ్యక్షులుగా గొట్టం ఉపేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గంధమాల రాజు, ఉపాధ్యక్షులుగా గడ్డమీద చంద్రం, గడసందుల నాగరాజు, కేతవత్ తిరుపతి, కోశాధికారిగా డి కుమార్, సహాయ కార్యదర్శి గుండె బాబు, మెరుగు అనిల్, ప్రచార కార్యదర్శులు పాశం నవీన్, పాకా జహంగీర్, మహమ్మద్ ఇషాక్ లతోపాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో జర్నలిస్టుల భవనం ఏర్పాటు, అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే విధంగా కృషి చేస్తామని అన్నారు. అదేవిధంగా జర్నలిస్టులకు ప్రమాద భీమా వచ్చే విధంగా, జర్నలిస్టుల సమస్యలపై పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

## సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- నకిలీ రుణాలు, ఆన్ లైన్ బెట్టింగ్, డీప్ ఫేక్ లాంటి మోసపూరతమైన నేరగాళ్లు పట్ల జాగ్రత్త**
**-సైబర్ నేరగాళ్లు పంపిన లింక్ లను మెసేజ్ లను క్లిక్ చేసి మోసపోవద్దు**
**- జిల్లా యస్.పి కె.అపూర్వ రావు**




**నల్గొండ- ఆగస్టు 2( మనం ప్రతినిధి ):** నకిలీ రుణాలు, ఆన్ లైన్ బెట్టింగ్,డీప్ ఫేక్ లాంటి మోసపూరితమైన నేరగాళ్లు పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ గారు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మీ ఫోన్ నందు లోన్ యాప్‌లను డౌన్‌లోడ్ చేయడం ద్వారా సులువుగా రుణం ఇవ్వడం, ఎక్కువ వడ్డీ వసూలు చేస్తూ కట్టని యెడల మీ ఫోన్‌లోని మీ పరిచయాలు, ఫోటోలు మరియు మీ వ్యక్తిగత విషయాలు అన్నీ వారి అధీనంలోకి తీసుకొని నరకం చూపుతారు అని పేర్కొన్నారు. అలాగే మీ కుటుంబ సభ్యుల, ఫోటోలను అశ్లీలంగా మార్చి స్నేహితులకు, బంధువులకు పంపి మానసికంగా ఇబ్బంది పెడతారు. కాబట్టి ఎట్టి పరిస్థితుల్లోనూ మీ ఫోన్‌లో లోన్ యాప్‌లను ఇన్‌స్టాల్ చేయవద్దన్నారు. సోషల్ మీడియా నుండి మీకు తెలిసిన వ్యక్తుల ఫోటోలు మరియు వాయిస్‌లను సేకరించి వాటిని డీప్‌ఫేక్ సాఫ్ట్‌వేర్‌కు జోడిస్తూ,మీకు తెలిసిన వారిలా నటించి, వారి వాయిస్‌తో సింక్ చేస్తారు. మీకు ఫోన్ చేసి మా అమ్మ హాస్పిటల్‌లో ఉందని.. 2 లక్షలు అర్జంట్‌గా కావాలి లేదంటే ఇంకేదైనా అవసరం ఉందని, అర్జంట్‌గా డబ్బులు కావాలి, మళ్లీ ఇస్తామని చెప్పి మోసం చేస్తారు అలాంటి వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు.ఆన్‌లైన్ బెట్టింగ్/జూదం జీవితానికి హానికరం తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించడానికి ఆన్‌లైన్‌లో పందెం/జూదం ఆడకూడదు, ఆన్‌లైన్ బెట్టింగ్/గ్యాంబ్లింగ్‌లో డబ్బు పోగొట్టుకోవడం తప్ప కోలుకున్న వారెవరూ లేరు అన్నారు.ఆన్‌లైన్ బెట్టింగ్ / జూదం నిర్వాహకులు ఎక్కువ లాభం ఎలా పొందాలో చూస్తారు కాని వారు మీకు లాభం కలిగించరన్నారు.మీరు ఆన్‌లైన్ బెట్టింగ్/గ్యాంబ్లింగ్ ద్వారా లాభాలను ఆర్జించినట్లయితే, మీ ఖాతా కొన్ని కారణాల వల్ల బ్లాక్ చేయబడుతుంది కాబట్టి అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే లింకులు,మెసేజ్ లు క్లిక్ చేయకూడదు.అంతే కాకుండా వైద్య సహాయం,పేరు పొందిన కంపెనీలలో ఉద్యోగాల పేరుతో సులభంగా నమ్మే మోసాలను ఎంచుకొని మోసాలు చేస్తున్నారు అని,ఎవరైనా ఇలాంటి మోసాలకు గురి అయితే వెంటెనే సైబర్ క్రైమ్ పోలీసులను సంప్రదించాలని లేని యెడల హెల్ప్ లైన్ నంబర్ 1930 కానీ 155260 కి కాల్ చేసి తెలియజేయగలరని అన్నారు.

## తల్లిపాలే శ్రీరామరక్ష: సూపర్వైజర్లు జ్ఞానేశ్వరి సుగుణమ్మ




**చింతపల్లి ఆగస్టు 2(మనం న్యూస్):** పుట్టిన బిడ్డలకు శ్రీరామరక్షగా ఉపయోగపడతాయని ఐసిడిఎస్ సూపర్వైజర్లు జ్ఞానేశ్వరి సుగుణమ్మ అన్నారు. నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం కుర్మపల్లి, కుర్మేడ్, తీదేడు, వర్కాల అంగన్వాడి కేంద్రాలలో బుధవారం చిన్నారులకు అక్షరాభ్యాసం అన్నప్రాసన తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు కుంభం శ్వేత శ్రీశైలం గౌడ్, ఉప సర్పంచి జంగయ్య కుర్మపల్లి సర్పంచి బొడ్డు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీదేవల్ బాలాజీ వేంకటేశ్వర స్వామి దేవస్థానములో ఘనంగా శాంతికల్యాణము



**కోదాడ,ఆగష్టు 02మనం న్యూస్:** బుధవారంఉదయం11గంటలకు సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణ పరిధిలోని తమ్మర బండపాలెము నందు స్వయంభువుగా వేంచేసియున్న శ్రీదేవల్ బాలాజీ వేంకటేశ్వర స్వామి దేవస్థానములో శ్రవణ నక్షత్ర యుక్త ప్రతిమాస శ్రీవారి “శాంతికల్యాణము” అత్యంత వైభవముగా,కన్నులపండువుగా భక్తజనుల ఆనందోత్సాహాల నడుమ జరిగినది.పెండ్లికాని వారికి పెండ్లిండ్లు జరుగుటకు, సంతానార్థులకు సత్సంతానము కొరకు మరియు ఇతరములైన సద్వాంఛల కొరకు సంకల్పింపబడిన ఈ మాసకల్యాణము దాదాపు రెండు గంటలకు పైగా శ్రీ పాంచరాత్రాగమ సిద్ధాంతము ప్రకారము వేదమంత్రాల నడుమ శాస్త్రోక్తముగా సాగినది.వల్లభి సన్నాయి వాద్యాలనడుమ వీనులవిందుగా జరిగినది. కల్యాణానంతరము స్వామి వారికి మహానివేదన,మంగళాశాసనము,తీర్థప్రసాద వినియోగము,పీటల మీద కూర్చున్న దంపతులకు భోజనాలు మొదలైన కార్యక్రమాలు దిగ్విజయముగా జరిగినవి. అనంతరం ఆలయ అర్చకులు చైర్మన్ ముడుంబై వేణుగోపాలచార్యులు మాట్లాడుతూ తమ్మర బండపాలెంలో స్వయంభుగా వెలసిన శ్రీదేవల్ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఎంతో మయమగల దేవుడని ఇక్కడకు వచ్చిన వారి కోరికలు కొంగు బంగారం లాగా తీరుతున్నాయని ఎంతోమందికి సంతానం లేని వారికి సంతానం కలిగిందని భక్తులకు అనేక రకాలుగా మేలు జరుగుతున్నాయని స్వయంగా వారే వచ్చి మాకు తెలుపుతున్నారని అన్నారు.ములుగు సిద్ధాంతి తన గ్రంథంలో జీవితంలో ఒక్కసారి అయినా తమ్మర బండపాలెం లో గల వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించాలని స్వయంగా రాసుకున్నారని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో ఆలయ అర్చకులు,చైర్మన్ ముడుంబై వేణుగోపాలాచార్యులు,సహాయార్చకులు ముడుంబై లక్ష్మణాచార్యులు, ముడుంబై వరదరాజ స్వామి,సహాయకులు ఎన్నీ సుదర్శనాచార్యులు,ఎన్నీ రంగాచార్యులు,సేవకులు పాల్గొన్నారు.

## దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ కి వినతిపత్రం అందజేత



**పెద్ద అడిశర్లపల్లి ఆగస్ట్ 02( మనంన్యూస్) :** ఆరోగ్యశ్రీ ఉద్యోగస్తుల సమస్యలపైన దేవరకొండ నియోజకవర్గ గౌరవ శాసనసభ్యులు మరియు %దీ=ూ% పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రామావత్ రవీంద్రకుమార్ గారికి ఆరోగ్యశ్రీ ఉద్యోగస్తుల సంగం జిల్లా అధ్యక్షులు గోలి నాగరాజు ఆధ్వర్యంలో కలిసి తమ సమస్యలపైన వినతిపత్రం అందచేశారు.ముఖ్యంగా ఆరోగ్య శ్రీ ఉద్యోగస్తులం ఉన్నత స్థాయి విద్యను అభ్యశించి లిఫ్ట్ ఆపేరేటర్ క్యాడరులో ఉన్నామని మా గురించి ఆలోచించి మా చదువులకు అనుగుణముగా డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్ గా క్యాడరు మార్పు జరిగే లా సహాయ సహకారాలు అందించాలని కోరారు. అందుకు గౌరవ శాసనసభ్యులు మీ ఆరోగ్యశ్రీ ఉద్యోగుల సమస్యల సాధనకై తప్పకుండ కృషి చేస్తానని తెలపడము జరిగింది.ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు గోలి నాగరాజు,వడ్త్యా భోజ్య నాయక్,స్వప్న,మంజుల,బిక్షపతి పాల్గొన్నారు.

# విద్యార్థి సంపూర్ణ విద్యా వికాసానికి దోహదపడేది తొలి మెట్టు



**మాడుగులపల్లి ఆగస్టు 2 ( మనం న్యూస్ ) :** విద్యార్థి సంపూర్ణ విద్యా వికాసానికి దోహదపడేది తొలి మెట్టు అని మండల విద్యాధికారి బాలాజీ నాయక్ అన్నారు బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొదటి విడత ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులకు ఏర్పాటుచేసిన రెండు రోజుల తొలిమెట్టు శిక్షణ కార్యక్రమానికి మండల విద్యాధికారి బాలాజీ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని అయన మాట్లాడారు. ప్రాథమిక స్థాయిలో అర్థవంతమైన బోధనా ప్రక్రియలు రూపొందించి విద్యార్థులకు తెలుగు ఆంగ్లము గణితము పై పట్టు సాధించే విధంగా తొలిమేట్టు కార్యక్రమాన్ని గత సంవత్సరమే పాఠశాల స్థాయిలో అమలుపరిచి సత్ఫలితాలు సాధించామని పేర్కొన్నారు. ఉపాధ్యాయులకు బరువులు తగ్గించి బాధ్యత పెంచే విధంగా సబ్జెక్టుల వారిగా హ్యాండ్ బుక్కులు ఇచ్చి విద్యార్థులకు కృత్యాలు తయారు చేయుటకు వర్క్ బుక్కులు కూడా ఇస్తున్నామని వాటిని ప్రణాళిక విధంగా అమలుపం చుటకు ఈ రెండు రోజుల శిక్షణా కార్యక్రమం దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రైవేట్ పాఠశాలల పోటీకి తగినట్లుగా నాణ్యమైన విద్య అందించి ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించాలని కోరారు. మధ్యాహ్న భోజన మేనులో భాగంగా అన్ని పాఠశాలలకు రాగి జావా బెల్లం సరఫరా చేశామని, ప్రతి విద్యార్థికి పోషక శక్తిని పెంచే రాగి బెల్లంతో జావా చేయించి ఇవ్వాలని కోరారు. విద్యాశాఖ పాఠశాల సమయసారని మార్పులు చేసిందని ప్రాథమిక పాఠశాలలు ఉదయం తొమ్మిది గంటల 30 నిమిషాల నుండి సా. 4.15 వరకు ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలలు 9.30 నుండి సా 4.45 వరకు నడపాలని నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా సెక్యూటూరి అధికారి వంగూరి వీరయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయులు వృత్తిపరమైన అభివృద్ధిని సాధించి విద్యార్థుల సమగ్ర వికాసానికి దోహదపడే నాణ్యమైన విద్యను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఎఫ్ ఎల్ ఎన్ నోడల్ అధికారి లక్ష్మణ్ నాయక్ స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నరసింహ నాయక్ రమణ తదితరులు పాల్గొన్నారు

# బకాయి వేతనాలకై బిక్షగాల్లుగా మారిన మిషన్ భగీరథ కార్మికులు




**నల్గొండ, ఆగస్టు 2( మనం ప్రతినిధి ) :** నల్గొండ జిల్లా పానగల్ ఎస్ ఈ ఆఫీస్ ముందర జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు ఇవ్వాలని , బకాయి వేతనాలు , ఉద్యోగ భద్రత , చట్టబద్ధ హక్కుల సాధనకై గత పది రోజులుగా దీక్షలు చేపట్టారు ఈ రోజు దీక్షలో భాగంగా లిగడియారం సెంటర్ ఎస్ పి టి మార్కెట్ లేబర్ ఆఫీస్ నందులి ,బిక్షాటన చేశారు కార్మికులను ఉద్దేశించి మిషన్ భగీరథ జేఏసీ కమిటీ చైర్మన్, కో చైర్మన్లు జంజరాల శ్రీనివాస్ , తిరుగుడు కృష్ణ , బత్తుల వెంకటేశం మాట్లాడుతూ జీవో నం 60 ప్రకారం బకాయి వేతనాలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు లేనియెడల 6 / 8 / 23 రోజు తర్వాత విధులు బహిష్కరించి జిల్లా వ్యాప్తంగా సమ్మె చేయడం జరుగుతుందని వారు అధికారులకు డిమాండ్ చేశారు మిషన్ భగీరథ కార్మికుల భిక్షాటనలో పాల్గొన్న నాయకులు కార్మికులు కుడుతాల సైదులు, ఎండి జానీ, నిమ్మనగోటి సీనయ్య, వెంకటమ్మ , వాణి , రాజేశ్వరి,రమేష్ ,పరమేష్ , మహబూబ్ ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు•

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో కనీస వసతులు కల్పించాలి

**ఆత్మకూర్(ఎం),**



**ఆగస్టు 2 (మనం న్యూస్):** సీపీఎం పార్టీ అధ్వర్యంలో ఆత్మకూరు యం మండల కేంద్రంలో ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలను బుధవారం పరిశీలించటం జరిగింది. అనంతరం సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బోల్లు యాదగిరి మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో కనీస వసతులు, నీరు, డ్రైనేజీ, రోడ్లు, కరెంటు, వీధి లైట్లు, కూడ లేక, 48 ప్లాట్లలో కేవలం 20 మంది మాత్రమే అందులో ఉంటున్నారని, వారుకూడా కనీస వసతులు లేక, అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇండ్లచుట్టూ నీరు నిలిచి బురదమయంగా ఉండటంతో, రోగాల బారినపడే అవకాశం ఉందని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే స్పందించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మోత్కూరు మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, ఆత్మకూర్ యం మండల కార్యదర్శి వేముల భిక్షం మాట్లాడుతూ డ్రైనేజీ తో పాటు, వీధి లైట్లు, సీసీ రోడ్లు, వెంటనే ఏర్పాటు చెయ్యాలని కోరారు. లేని పక్షంలో సీపీఎం పార్టీ అధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపూర్ గణేష్, నరసింహ, లక్ష్మి, సోమయ్య, రాములు ప్రముఖులు పాల్గొన్నారు.

# పేదల శ్రేయస్సు కోసమే సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే భాస్కర్ రావు



**అడవిదేవులపల్లి, ఆగస్టు 2, (మనం న్యూస్ ):** పేదల శ్రేయస్సు కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని మిర్యాలగూడ నియోజకవర్గం ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు అన్నారు.మొల్కచర్లగ్రామంలో -5, కొత్త న0ది కొండగ్రామంలో -3, బాల్నేపల్లిగ్రామం లో -2, ముదిమాణిక్యం గ్రామం లో -2, చిట్యాల గ్రామం లో -1, అడవిదేవులపల్లి గ్రామం లో -1, జీలకరకుంట తండా గ్రామం లో -1, వస్రం తండా గ్రామం లో -1, బంజారా తండా గ్రామం లో -1 కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకం ద్వారా మండలం వ్యాప్తంగా మంజురైనా 17 మందికి చెక్కులను బుధవారం మిర్యాలగూడ పట్టణం లోని %ూా=జ% ఫ0క్షన్ హాలు న0దు ఎంపీపీ బాలాజీ నాయక్, ఆయా గ్రామ సర్పంచ్ ల చేతుల మీదుగా ఆయన లబ్ధిదారులకు పంపిణీ చేసినారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాస్కర్ రావు మాట్లాతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా ఇస్తున్నాయని అన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే సీఎం కేసీఆర్ ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు.సీఎం కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ దేశానికే మార్గదర్శిగా మారారని కొనియాడారు. పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని స్పష్టం చేశారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు వినియోగించుకొని ఆర్థికంగా లబ్ధిపొందాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీల పథకం ప్రకారమే ఆసరా పింఛన్ రైతుల కొరకు రైతుబంధు, రైతు భీమా 24 గంటల కరెంటు, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని తెలిపారు.గతంలో ఆడపిల్ల పెళ్లి చేయాలంటే పెద్ద వ్యాపారస్తుల తో అప్పు చేసి పెళ్లి చేయాల్సిన పరిస్థితి ఉండేదని నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక సీఎం కేసీఆర్ దూరదృష్టితో ఆలోచించి ఎస్సీ,ఎస్టీ ,బిసి, మైనార్టీ ఆడపిల్లలకు అన్ని వర్గాల ప్రజలకు అన్న గా అండగా ఉంటానని కల్యాణలక్ష్మి రూపంలో మొదట50,000 నుంచి, నేడు లక్ష నూట పదహారు రూపాయలు అందజేసి ఆడపడుచులకు అండగా పెద్దన్నగా నిలిచారని అన్నారు.పెళ్లి సమయంలో ఒక వేళ అప్పు చేసిన అప్పులు తీర్చే ధైర్యం తల్లిదండ్రులకు ఇచ్చి అండగా నిలిచిన నాయకుడు కెసిఆర్ కళ్యాణ లక్ష్మి రూపంలో వారికి ఆదుకుంటున్నారని తెలిపారు .రైతు కోసం రైతు బంధు, రైతు బీమా, రైతు సమావేశాల కోసం రైతు వేదిక నిర్మాణాలను ఏర్పాటు చేశారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలందరు సంతోషంగా సుఖ సంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలని సీఎం కోరిక అని తెలిపారు .మహిళలు ఈ కళ్యాణలక్ష్మి డబ్బులను వృధా చేయకుండా అవసరానికి వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా డి.సి.యం.ఎస్ వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ బైరం బుచ్చయ్య (సంపత్), మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ కుందూరు వీరకోటి రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాపారావు, మిర్యాలగూడ మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్ర విష్ణు, %ూాజూ% చైర్మన్ రాములు గౌడ్, వేములపల్లి మండల పార్టీ అధ్యక్షులు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, ఎంపిపి పోకల శ్రీ విద్య రాజు, అడవిదేవులపల్లి మండల ఎంపిపి ధనవాత్ బాలాజీ నాయక్, మాడ్గులపల్లి మండల పార్టీ అద్యక్షులు బాబయ్య, మోసిన్ అలీ, దామరచర్ల ఎంపిపి నందిని, జడ్పిటిసిలు కుర్ర సేవ్యా నాయక్, లలితా హాతిరం నాయక్, ఏండి యూసుఫ్, జొన్నలగడ్డ పట్టణ కౌన్సిలర్లు, జిలకర కుంట తండా గ్రామ సర్పంచ్ కుర్ర ఫకీరా, రమావత్ బాలు నాయక్,ఆయా గ్రామాల సర్పంచులు, ఎం.పి.టి.సిలు, బి.ఆర్.ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ సాధన సమితి పోరాట ఫలితమే నైట్ హాల్ట్ బస్సు పునరుద్ధరణ




**మోత్కూర్, ఆగస్టు 2( మనం ప్రతినిధి ) :** బీసీ రిజర్వేషన్ సాధన సమితి పోరాట ఫలితమే నైట్ హాల్ట్ బస్సు పునరుద్ధరణ ప్రారంభం అయ్యిందని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు ఇది మంగళవారం సాయంత్రం 7:00 నల్లగొండ నుండి బయలు దేరి నార్కట్ పల్లి కి 7:30ని. వస్తుందని. అక్కడి నుండి మోత్కూరు కు 9బీ00గం.. చేరుకుంటుందని. ఇట్టి బస్సు సౌకర్యాన్ని విద్యార్థులు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బస్సు సౌకర్యం కల్పించిన సందర్భంగా ఆర్టీసీ నల్లగొండ ఆర్.ఎం ,డి.ఎం కు కృతజ్ఞతలుతెలిపిన బీసీ రిజర్వేషన్ సాధన సమితి నాయకులు..అనంతరం ఆర్టీసీ డ్రైవర్ , కండక్టర్ లకు స్వీట్లు తినిపించి హర్షం వ్యక్తం చేశారు.

# గుర్తుతెలియని వ్యక్తుల పట్ల ప్రజలూ అప్రమత్తంగా ఉండాలి: చింతపల్లి ఎస్సై సతీష్ రెడ్డి



**చింతపల్లి ఆగస్టు 2. ( మనం న్యూస్) :** గుర్తుతెలియని వ్యక్తుల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని చింతపల్లి ఎస్సై సతీష్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం చింతపల్లి పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నేటి సమాజంలో యువత డ్రగ్స్ కు బానిసలుగా వ్యవహరించి వృద్ధుల మెడలో నుంచి బంగారు అభరణాలు తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న యువకుల పేర్లు వివరాలను సేకరించి తమకు అందించాలన్నారు.

# గీత కార్మికులకు వృత్తి పెన్షన్ 5000 రూపాయలు ఇవ్వాలి

**మోత్కూర్, ఆగష్టు 02 (మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర గీత పనివారల సంఘం పిలుపుమేరకు బుధవారం జిల్లా గీత పనివారల సంఘం ఆధ్వర్యంలో మోత్కూరు డిప్యూటీ తహసిల్దార్ కి వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా జిల్లా గీత పనివారల సంఘం అధ్యక్షులు చాపల అంజయ్య పాల్గొని మాట్లాడుతూ చెట్టుపై నుండి పడిన వారికి గతంలో మాదిరిగానే శాశ్వత తాత్కాలిక వికలాంగులుగా గుర్తించుటకు ప్రభుత్వ సివిల్ సర్జన్ అసిస్టెంట్ సివిల్ సర్జన్ ఇచ్చే విధానాన్ని పునరుద్ధరించాలని మెడికల్ బోర్డు విధానం రద్దు చేయాలని ఎక్స్ గ్రేషియా మరణించిన వారి కుటుంబానికి మరియు శాశ్వత వికలాంగులైన వారికి పది లక్షల రూపాయలు పెంచాలని తాత్కాలిక గాయాల పాలైన వారికి 50 వేల రూపాయలు ఇవ్వాలని పెన్షన్ ను వృత్తి పెన్షన్ గా గుర్తించి ఐదు వేల రూపాయలు ఇవ్వాలని అన్నారు గీత వృత్తిదారులకు ఉచితంగా వాహనాలు మోపెడు బైకులు మరియు వృత్తి పరికరాలు ఇవ్వాలని అలాగే కళ్ళు గీత వృత్తి సంక్షేమ చట్టం తెచ్చి వృత్తిదారులకు ఇళ్ల స్థలాలు విద్యా వైద్యం స్కాలర్షిప్లు అందించాలని బీసీ బంధు పథకం గీత వృత్తిదారులకు వర్తింపజేసి ఆర్థిక సాయం అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా నందనంలో మీరా పరిశ్రమకు స్వాతంత్ర సమరయోధుడు బొమ్మగాని ధర్మ బిక్షం పేరు పెట్టాలని వినతి పత్రంలో పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మోత్కూరు సొసైటీ అధ్యక్షులు బీసు సత్తయ్య ఉపాధ్యక్షులు మొదల కృష్ణ కమిటీ సభ్యులు అన్నపు వెంకన్న ఎడ్ల రామచంద్రం బైరు భిక్షం బైరు లింగయ్య పులకరం మల్లేష్ మొదల యాకు అన్నపు శ్రీరాములు మల్లె బోయినఅంజయ్య గంగాదేవి మహేష్ మల్లె బోయినబుచ్చయ్య మోరి గాల సోమయ్య అన్నపు భాస్కర్ పాల్గొన్నారు



## సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి..!

**– ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు**



**మిర్యాలగూడ, ఆగష్టు 02 (మనం న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు కోరారు. బుధవారం స్థానిక ఏఆర్ సీ ఫంక్షన్ హాల్లో నియోజక వర్గానికి చెందిన 283 మంది షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మీ స్కీం లబ్ధి దారులకు రూ. 2.83 కోట్ల విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మార్చేందుకు సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారన్నారు. అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని ముందు ఉంచిన బీఆర్ ఎస్ ను మళ్లీ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మన్ తిప్పన విజయసింహ రెడ్డి, రైతు బంధు సమితి అధ్యక్షులు చింత రెడ్డి శ్రీనివాస రెడ్డి, డీసీఎంఎస్ వైస్ ఛైర్మన్ దుర్గంపూడి నారాయణ రెడ్డి, ఏఎంసీ ఛైర్మన్ బైరం బుచ్చయ్య (సంపత్), వైస్ ఛైర్మన్ కుందూరు వీరకోటి రెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ కుర్ర విష్ణు, బి ఆర్ ఎస్ నాయకులు సాధినేని శ్రీనివాస రావు, అంజన్ రాజు, సోము సుందర్, శ్రీనివాస రెడ్డి తదితరులున్నారు.

## యాదవ విద్య వంతుల జిల్లా కార్యదర్శిగా బండి శ్రీనివాస్ యాదవ్



**మాడుగులపల్లి ఆగస్టు 2 ( మనం న్యూస్ ) :** మాడుగుల పల్లి మండల పరిధిలోని కుక్కడం గ్రామానికి చెందిన ఊరి బండి శ్రీనివాస్ యాదవ ని యాదవ విద్యావంతుల జిల్లా కార్యదర్శిగా నియమిస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు ఈరాటి బాలరాజ్ యాదవ్ ప్రకటించారు. ఈ సందర్భంగా బుధవారం నూతనంగా ఎన్నికైన ఊరి బండి శ్రీనివాస్ కి నియామక పత్రం అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ..ఎంతో నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించిన ప్రతి ఒక్క యాదవ్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజులలో యాదవ హక్కుల సాధన కోసం, తమకు వచ్చే రిజర్వేషన్లపై పోరాటానికి తమ శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు.

## బాధ్యతలు స్వీకరించిన నూతన ఎస్సై




**నాగార్జునసాగర్ ఆగస్టు 2 మనం న్యూస్**

నాగార్జునసాగర్ నూతన ఎస్సై గా ఎస్.సంపత్ గౌడ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన వి.సురేష్ బదిలీపై సాగర్ తిరుమలగిరి వెళ్లగా,నల్గొండ టూ టౌన్ నుంచి సంపత్ గౌడ్ నాగార్జునసాగర్ కు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు తనవంతు కృషి చేస్తానన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేసిన బీసు చందర్ గౌడ్



**ఆత్మకూర్ (ఎం), ఆగస్టు 2 (మనం న్యూస్):** ఆలేరు అభివృద్ధి ప్రదాత ప్రభుత్వ విప్, శాసన సభ్యురాలు శ్రీమతి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి సహకారంతో ఆత్మకూరు మండలంలోని వివిధ గ్రామాలలో టీరేపాక కు చెందిన జీగరి మల్లయ్యకు రూ. 1,50,000 ఎల్ ఓ సీ, మూల సాయిలుకీ రూ.17,500, పోతిరెడ్డిపల్లికి చెందిన మక్తాల కేతమ్మకి రూ.25,000, పల్లెర్లకు చెందిన వంగపల్లి అర్జున్ తండ్రి వెంకటయ్యకి రూ. 25,000, ఎన్ యాదిరెడ్డికి రూ.60,000 లింగరాజుపల్లి గ్రామానికి చెందిన ఎర్ర యాదిరెడ్డి తండ్రి ఎల్లారెడ్డికి రూ.25,000 రూపాయల చొప్పున ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సి ఎం ఆర్ ఎఫ్ తెలంగాణలో పార్టీలకు అతీతంగా పేద ప్రజల ఆరోగ్యానికి సంజీవినిలా మారిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మోత్కూర్ మార్కెట్ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్, గడ్డమీది రమేష్ గౌడ్, సర్పంచులు ఏనుత్తుల ప్రమీల రాములు, మరియు నాయిని నర్సింహారెడ్డి, గణగాని మాధవి మల్లేష్ గౌడ్, మండల నాయకులు సోలిపురం రాంరెడ్డి, సాంస్కృతిక విభాగం అధ్యక్షులు గంధమల్ల శివశంకర్, యాస మహేందర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు యాస అంజిరెడ్డి, జక్క మల్లారెడ్డి ఎర్ర సోమిరెడ్డి, నాయిని శశికల, యాదమల్లు, ఏనుతుల వంశీకృష్ణ, సోలిపురం వెంకటరెడ్డి, తవిటి రాజు, గంధమల్ల గణేష్ పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ జి.కోటిరెడ్డి సన్మానించిన మోత్కూర్ రెడ్ క్రాస్ కమిటీ సభ్యులు




**మోత్కూర్, ఆగష్టు 02 (మనం న్యూస్) :** యాదాద్రి భువనగిరి జిల్లా కార్యాలయంను బుధవారం రాష్ట్ర రెడ్ క్రాస్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ జి. కోటిరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి మండలంలో సభ్యత్వ నమోదు చేయించి కమిటీలు వేయాలని,యూత్ రెడ్ క్రాస్, జూనియర్ రెడ్ క్రాస్, కమిటీలను కూడా త్వరిత గతిన పూర్తిచేయాలని సూచించారు.జిల్లాలో వీలైనన్ని రక్తదాన ,ఆరోగ్య అవగాహన శిబిరాలను నిర్వహించి రాష్ట్రంలోనే జిల్లాను ప్రథమంగా ఉంచే విధంగా పనిచేయాలని తెలిపారు జిల్లా కార్యాలయం కోసం ప్రభుత్వం కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు . ఈ సందర్భంగా జిల్లా రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో కోటిరెడ్డిని శాలువా తో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షులు గుర్రం లక్మినర్సింహ రెడ్డి,రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్. మహేందర్ రెడ్డి,జిల్లా వైస్ ఛైర్మన్ దిడ్డి బాలాజీ, జిల్లా కమిటీ సభ్యులు,కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి,పన్నాల శ్రీనివాస్ రెడ్డి,షేక్ హమీద్ గారు,మోత్కూర్ కమిటీ నాయకులు సత్యానంద్,మంగేష్,యూత్ కమిటీ నాయకులు శివ,నవీన్ తదితరులు పాలుగొన్నారు.

## తెలంగాణలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే: పాశం సత్తిరెడ్డి

**వలిగొండ, ఆగస్టు 2 (మనం న్యూస్):**

తెలంగాణలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని వలిగొండ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఒక సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలంతా కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తున్నారని, బిఆర్ఎస్ పాలనలో ప్రజలంతా విసిగిపోయారని రాబోయే ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్ కు తగిన బుద్ధి చెప్తారని అన్నారు. వలిగొండ మండలంలో పలువురు పార్టీ మారినంత మాత్రాన పార్టీకి ఎటువంటి నష్టం లేదని కాంగ్రెస్ కార్యకర్తలు అధైర్య పడవద్దని భువనగిరి నియోజకవర్గంలో ఎగిరేది కాంగ్రెస్ జెండా యేనని, కాంగ్రెస్ పార్టీ



అధిష్టానం ఎవరికి టికెట్ ఇచ్చిన నియోజకవర్గంలోని నాయకులు కార్యకర్తలు అంతా కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుంటామని అన్నారు.

## తల్లిపాలతో పిల్లలకు రోగ నిరోధక శక్తి పెరుగుతుంది

**– ఘనంగా తల్లిపాల మహోత్సవాలు**

**మాడుగులపల్లి ఆగస్టు 2 (మనం న్యూస్ ) :**

డబ్బా పాలు వద్దు తల్లిపాలే ముద్దని తల్లిపాలు తాగడం వల్ల పిల్లలలో రోగనిరోధక శక్తి పెరుగుతుందని అంగనివాడి సూపర్వైజర్ రజిని అన్నారు. మండల పరిధిలోని గంధ్ర వానీగూడెం గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా తల్లిపాల ప్రాధాన్యత విశిష్టతపై గర్భిణులు బాలింతలకు అవగాహన కల్పించారు పుట్టిన బిడ్డలకు తల్లి నుంచి వచ్చే ముర్రి పాలను ఆరు నెలల పాటు ఇవ్వడం వల్ల తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని చెప్పారు పిల్లలకు రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో ఏ డబ్ల్యుటి జానకి అంగన్వాడి టీచర్లు ఆయాలు బాలింతలు తల్లులు తదితరులు పాల్గొన్నారు

## మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా బేత వెంకటేష్ నియామకం

**మర్రిగూడ, ఆగస్టు 02,మనం న్యూస్:** మండలంలోని రాంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బేత వెంకటేష్ యాదవ్ మర్రిగూడెం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా నియమిస్తూ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి బుధవారం నియామకపు ఉత్తర్వులను జారీ చేశారు. ఈ సందర్భంగా బేత వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర కమిటీ జిల్లా కమిటీ ఆదేశాలను పాటిస్తూ యువతను కాంగ్రెస్ పార్టీ వైపు ఆకర్షింప చేయడానికి నిరంతరం పని చేస్తానని ఈ సందర్భంగా వెంకటేష్ అన్నారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మునుగోడు నియోజకవర్గం ఇంచార్జ్ చలమల్ల కృష్ణారెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడమే లక్ష్యంగా పని చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేనారెడ్డి కి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మునుగోడు ఇన్చార్జి చలమల కృష్ణారెడ్డి కి యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యువజన కాంగ్రెస్ నల్గొండ జిల్లా ఇన్చార్జి మెరుగు రమేష్ రెడ్డి కి కాంగ్రెస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు శంకర్ నాయక్ కి యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రాజా రమేష్ యాదవ్ కి మర్రిగూడ మండల అధ్యక్షులు ముద్దం నరసింహ గౌడ్ కి కృతజ్ఞతలు తెలిపారు. మర్రిగూడ టౌన్ యూత్ అధ్యక్షునిగా చెరుకు వినోద్ కుమార్ గౌడ్ గారిని నియమించడం జరిగింది.



## ముర్రు పాలు బిడ్డలకి శ్రేష్ఠకరం



**-ఐసీడీఎస్ సూపర్ వైజర్ నాగమణి**

**అడవిదేవులపల్లి, ఆగస్టు 2, (మనం న్యూస్ ):** తల్లికి మొదటిగా వచ్చే ముర్రుపాలు గంటలోపు బిడ్డలకు పట్టిస్తే శ్రేయస్కరమని మండల ఐసీడీఎస్ సూపర్ వైజర్ నాగమణి అన్నారు. బుధవారం అంగన్వాడి కేంద్రాలలో తల్లి పాల వారోత్సవాల భాగముగా మండల కేంద్రం లోని అంగన్వాడీ కేంద్రం 2 నందు ఏర్పాటు చేసిన సమావేశం లో ఆమె పాల్గొని మాట్లాతూబిడ్డ పుట్టిన గంటలోపే మురుపాలను బిడ్డకు పట్టించాలని ముర్రు పాలు తాగిన బిడ్డ ఆరోగ్యవంతంగాను రోగనిరోధక శక్తిని కలిగి ఉంటారని అన్నారు. అలాగే పుట్టినప్పటి నుండి బిడ్డకు ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని ఆరు నెలల తరువాత అనుబంధాహారం మొదలు పెడుతూ 24 నెలల వయసు వచ్చేంతవరకు బిడ్డకు తల్లిపాలు కొనసాగించాలని గర్భిణీలకు బాలింతలకు వివరించారు. ఇట్టి కార్యక్రమంలో డాక్టర్ నిపుణ్ కుమార్ ,ఏఎన్ఎం జానకి, అంగన్వాడీ టీచర్స్ నారాయణమ్మ,శోభ, రమాదేవి, మనమ్మ, రేణుక మరియు ఆశా వర్కర్స్ గర్భిణీలు బాలింతలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వివాహ వార్షికోత్సవ వేడుక



**నకిరేకల్, ఆగస్టు 02,(మనం న్యూస్):** నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం - పుష్పక్క దంపతుల 22వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా నకిరేకల్ పట్టణం పన్నాలగూడెం లోని క్యాంప్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శుభాకాంక్షలు తెలియజేసిన నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాపతినిదులు,నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**ఆత్మకూర్(ఎం), ఆగస్టు 2 (మనం న్యూస్):** మండలంలోని టీ. రేపాక గ్రామంలో బుధవారం రోజున ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మూల సాయిలు, వెంకటయ్య 17,500 అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ గ్రామ సర్పంచ్ ఏనూతుల ప్రమీల రాములు, గ్రామ శాఖ అధ్యక్షులు యాస అంజిరెడ్డి, జిల్లా నాయకులు గడ్డమీద రమేష్ గౌడ్, మండల్ నాయకులు గడ్డం దశరథ గౌడ్, మండల యూత్ సెక్రెటరీ జనరల్ యాస మహేందర్ రెడ్డి, విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు ఏనూతుల వంశీకృష్ణ, సోలిపురం రామ్ రెడ్డి మరియు గ్రామ నాయకులు పాల్గొనడం జరిగింది.

## కొండేటి ఆధ్వర్యంలో విద్యార్థి నాయకుడు సంపత్ జన్మదిన వేడుకలు



**నకిరేకల్, ఆగస్టు 02,(మనం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ కార్యాలయంలో విద్యార్థి నాయకుడు జిల్లా సంపత్ భర్త్ డే వేడుకలను ఘనంగా నిర్వహించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జి కొండేటి మల్లయ్య.కేక్ కట్ చేసి,స్వీట్లు పంచుకున్న విద్యార్థి నాయకులు. ఈ భర్త్ డే వేడుకల్లో టీపీసీసీ డెలికేట్ సుంకరబోయిన నర్సింహా యాదవ్,బొప్పని యాదగిరి,ఎలిజాల నాగరాజు,విద్యార్థి నాయకులు ఆవుల వేణు, నాగరాజు,శివరాం,చంధన్, ఉమేష్,ప్రశాంత్,సాయి, వినయ్,నాగేష్,నాగేందర్, సేపేష్,దేవేందర్,వెంకన్న, భరత్,సాయి,సంపత్, మహేష్,మాలిక్,చరణ్, లక్ష్మణ్,సంపత్,సురేష్,నవీన్, నరేష్,ఉదయ్,మణి,పవన్, సన్నీ,సాయి,ఉపేందర్, సందీప్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కిష్టాపురం గ్రామంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



**మునుగోడు, ఆగస్టు 02(మనం న్యూస్):** మండల పరిధిలోని కిష్టాపురం గ్రామంలో అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా గర్భిణీ బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు పుట్టిన బిడ్డకు తల్లి ముర్రుపాలు తాగించడం వల్ల పిల్లలకు వ్యాధి నిరోధక శక్తి ఎక్కువగా పెరిగి రోగాల బారి నుండి కాపాడుకోవచ్చు అన్నారు తల్లిపాలు తాగే ప్రతిబిడ్డ ఆరోగ్యంగా ఉంటుందని చెప్పారు పుట్టిన బిడ్డకు వెంటనే తల్లి పాలు పట్టించడం అనేది బిడ్డకు తల్లి ఇచ్చే మొదటి బహుమతిగా భావించి తల్లిపాలను పట్టించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నందిపాటి రాధా ఐసిడిఎస్ సూపర్వైజర్ సరస్వతి రమాదేవి వి రాధ అంగన్వాడీ టీచర్లు బి మంజుల సుజాత వి బి కే నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## యాదవ మహా గర్జన విజయవంతం చేయాలి




**వేములపల్లి ఆగస్టు2( మనం న్యూస్ ):** యాదవుల సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 8వ తేదీన హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద తలపెట్టిన యాదవ మహా గర్జన సభను విజయవంతం చేయాలని కట్టంగూర్ మాజీ జెడ్పిటిసి జటంగి నరసయ్య యాదవ్ కోరారు. బుధవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద మహా గర్జన గోడ పత్రికను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. జనాభా ప్రాతిపదికన యాదవులకు 22 ఎమ్మెల్యే సీట్లు, ఎంపీ సీట్లతో పాటు నామినేట్ పదవులలో యాదవులకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని, యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ప్రత్యేక నిధులను కేటాయించాలన్నారు. అదేవిధంగా డీడీలు కట్టిన యాదవ సోదరులకు రెండవ విడత గొర్రెల పంపిణీ చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు తిరుగుడు రవి యాదవ్,మిర్యాలగూడ డివిజన్ యాదవ సంఘం కార్యదర్శి చేగొండి మురళి యాదవ్,యాదవ సంఘం గౌరవ సలహాదారుడు నాగేశ్వరరావు యాదవ్, జ్వాలా యాదవ్, జిల్లా యువజన కార్యదర్శి అంజి యాదవ్, వేములపల్లి మాజీ సర్పంచ్ జడ రాములు యాదవ్, నియోజకవర్గ అధ్యక్షులు చిలకల మురళి యాదవ్, గుండెబోయిన మల్లయ్య యాదవ్, చింతలచెరువు లింగయ్య, మారయ్య,అంజి,దొంగరి శీను తదితరులు పాల్గొన్నారు.

## బిజిఆర్ ఫౌండేషన్ సహకారంతో పౌష్టికాహారం అందజేత

**నకిరేకల్,ఆగస్టు 02,(మనం న్యూస్):** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నకిరేకల్ ఎంపిపి బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతున్న సుమారు 40 మంది నిరుపేద కుటుంబలు వున్నాయని,మండల ఆరోగ్య అధికారులు ఎంపిపి దృష్టికి తీసుకురావడంతో వారు వెంటనే స్పందించి తమ బిజిఆర్ ఫౌండేషన్ ద్వారా వారికి అధిక పౌష్టికవిలువలు గల ఆహారాన్ని వారికి అందించారు. ఈ కార్యక్రమంలో బిజిఆర్ ఫౌండేషన్ చైర్మన్ బచ్చుపల్లి గంగాధర్ రావు,తాటికల్ యంపిటిసి గాదగోని శ్రీలతకొండయ్య,పాలెం యంపిటిసి షేక్ యాస్మీన్ నయిమ్,ఓగోడ్ యంపిటిసి లోడే సాగర్, నర్సింహపురం సర్పంచ్ పవన్ రెడ్డి,మరియు ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## చందుపట్లలో తల్లిపాల వారోత్సవ కార్యక్రమ నిర్వహణ



**నకిరేకల్, ఆగస్టు 02,(మనం న్యూస్)** :తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరమని, బిడ్డపుట్టిన గంటలోపు తల్లిపాలు పట్టించాలని దీంతో వ్యాధినిరోధక శక్తి పెరగుతుందని వైద్యురాలు కావ్య అన్నారు. చందుపట్ల గ్రామంలోని అంగన్వాడీ సెంటర్-1లో బుధవారం తల్లిపాల వారోత్సవ కార్యక్ర మం నిర్వహించారు. తల్లిపాల అవశ్యకతపై అవగాహన కల్పించారు. ప్రతి నెలా బిడ్డ బరువు తెలుసుకుంటూ వ్యాధి నిరోధక వ్యాక్సిన్లను తప్పక వేయించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు సూర్యకళ,నాగమణి,వీబీకే సంప్రద,శ్రీలత,శ్రీవాణి, విజయకుమారీ,ఆశా కార్యకర్తలు లలిత,జానకమ్మ, ఇందిర, ఉమా తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింల అభివృద్ధి కోసం మైనార్టీ బంధు కూడా తెచ్చిన ఘనత కేసీఆర్‌దే

**హాలియా, ఆగస్టు 3 మనం న్యూస్:** హాలియా లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మైనార్టీ కార్పొరేషన్ నిధుల నుంచి చిరు వ్యాపారులకు 80 శాతం సబ్సిడీతో అందిస్తున్న సబ్సిడీ రుణాల చెక్కులను 11 మంది మైనార్టీ లబ్ధిదారులకు అందజేసిన నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ గారులి.

లినాగార్జునసాగర్ నియోజకవర్గంలోని 11 మంది ముస్లిం మైనార్టీలకు 15 లక్షల రూపాయల చెక్కులు అందజేత

కులాల, మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు ఆదుకుంటున్న నాయకుడు కేసీఆర్ నాగార్జునసాగర్ నియోజకవర్గ మైనార్టీల తరఫున సీఎం కేసీఆర్ గారికి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే నోముల భగత్ గారు. ఈ కార్యక్రమం లో జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు,మాజీ ఆబ్కాబ్ చైర్మన్ యడవల్లి విజేందర్ రెడ్డి,మార్కెట్ చైర్మన్ లు జివ్వాజీ వెంకటేశ్వర్లు, మర్ల చంద్రా రెడ్డి,మాజీ మార్కెట్ చైర్మన్ యడవల్లి మహేందర్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ సలహాదారులు వెంపాటి శంకరయ్య,మండల పార్టీ అధ్యక్షులు కురాకుల వెంకటేశ్వర్లు , పట్టణ అధ్యక్షులు చేరుపల్లీ ముత్యాలు,వైస్ చైర్మన్ నల్గొండ సుధాకర్,మార్కెట్ వైస్ చైర్మన్ రామలింగయ్య,ఎంపీటీసీ వెంకటయ్య,కౌన్సిలర్ నళ్ళబోతు వెంకటయ్య , సర్పంచ్ కేశ శంకర్ ,మండలపార్టీ ప్రధానకార్యదర్శి యనమల సత్యం,పట్టణ కార్యదర్శి దోరేపల్లి వెంకన్న ,మార్కెట్ డైరెక్టర్ సురభి రాంబాబు,కో ఆప్షన్ మెంబర్ చాపల సైదులు,చెన్ను డొమినిక్,షేక్ అన్వర్ ,పెరూర్ దేవస్థాన చైర్మన్ రామలింగయ్య,నాయకులు బంధిలి సైదులు, మట్టరెడ్డి ,గోపిషెట్టి సైదులు, షకీల్,జానకి రాములు,మారయ్య,దుబ్బ అనిల్ కుమార్,మరియు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని సద్వినియోగం చేసుకోవాలి -డా.:ఉపేందర్ -



**అడవిదేవులపల్లి, ఆగస్టు 2, (మనం న్యూస్ ):** జాతీయ నులిపురుగుల నివారణ దినోత్స వాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వైద్యాధికారి డా ఉపేందర్ తెలిపారు. బుధవారం మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం న%శీ%దు ఏర్పాటుచేసిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ నేడు జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఒక సంవత్సరం వయస్సు నుంచి 19 సంవత్సరమల వయస్సు గల బాల, బాలికలకు నులిపురుగుల నివారణకు గాను ఆల్బెండాజోలు మాత్రలు అన్ని అంగన్వాడీ కేంద్రాలలో, ప్రభుత్వ మరియు ప్రవేటు పాఠశాలలో మరియు సంక్షేమ హాస్టల్ పిల్లలకు వేయనున్నట్లు తెలియజేసారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని తేదీ 01.08.2023 మంగళవారం నాడు వైద్య సిబ్బందికి అవగాహనా కార్యక్రమం నిర్వహించమని తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్స్, పాఠశాల ఉపాధ్యాయులు, సంక్షేమ హాస్టల్ వార్డెన్స్ విధిగా ఈ కార్యక్రమం లో పాల్గొని వంద శాతం పిల్లలకు మాత్రలు అందజేయాలనీ కోరినారు. ఆశా కార్యకర్తలు బడిలో రిజిస్టర్ కానీ పిల్లలను గుర్తించి వారికి కూడా మాత్రలు వేయవలెనని తెలియజేసినారు. కావున ప్రజా ప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయగలరని కోరినారు.

# కంటి ఆరోగ్యంపై జాగ్రత్తగా ఉండాలి

## - మండల వైద్యాధికారి డా :ఉపేందర్



**అడవిదేవులపల్లి, ఆగస్టు 3 మనం న్యూస్:** ప్రతి ఒక్కరూ కంటి ఆరోగ్యంపై ప్రత్యేకంగా జాగ్రత్తలు తీసుకోవాలి. కండ్లకలక వ్యాధికి అన్ని ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స ఉన్నది.. కండ్లకలక వ్యాధి సోకినా, లేకపోయినా, చేతులతో కళ్లను తాకకుండా ఉండాలి. కళ్ళను తాకాల్సివస్తే ఎల్లప్పుడూ ముందు, తరువాత చేతులను కడుక్కోవాలి. కళ్ళ నుంచి ఏదైనా నలుసులు లేదా చికాకును కలిగించే వాటిని శు భ్రపరచడానికి టిష్యూ కాగితాలను కూడా ఉపయోగించొచ్చు. కాంటాక్టు లెన్స్‌లు కళ్ళకు చికాకు కలిగిస్తాయి, ప్రత్యేకించి అవి ఎక్కువ కాలం ధరిస్తే కళ్లను రుద్దాలనే కోరికను సృష్టించొచ్చు. కాంటాక్ట్ లెన్సులు ఉపయోగించే వారైతే, కొంత కాలం పాటు కళ్లద్దాలు వాడండి. వైరస్ లేదా బ్యాక్టీరియా అనేది మీ కంజక్టివా ఉపరితలంపై నివసిస్తుంటే, మీ కనురెప్పలను శుభ్రం చేయడం ద్వారా వైరస్ లేదా బ్యాక్టీరియాను తీసివేయడంలో సహాయపడుతుంది. ఇది చికాకును కూడా తగ్గిస్తుంది. కళ్ళు వదులుగా తయారయ్యేలా చేస్తుంది.

# పెండింగ్లో ఉన్న వేతనాలు తక్షణమే విడుదల చెయ్యాలి

## -28వ రోజుకు చేరిన గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె
## -కార్మికుల సమస్యలను పరిష్కరించండి...
## -సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు దయానంద్



**అడవిదేవులపల్లి, ఆగస్టు 2, (మనం న్యూస్ ):** గ్రామపంచాయతీ కార్మికుల సమస్య లను వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు దయానంద్,మండల సీనియర్ నాయకులు జట్టంగి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రం లో గ్రామపంచాయతీ కార్మికులు 28 రోజులుగా చేస్తున్న సమ్మె కు సంఘీభావం గా బుధవారంనాడు వారు సిఐటీయు ఆధ్వర్యంలో మద్దతూ తెలియజేసినారు. ఈ సందర్బంగా వారు మాట్లాతూ గ్రామపంచాయతీ కార్మికుల మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి పర్మినెంట్ చేయాలని కోరినారు. వేతనాలు పెంచాలనిఅన్నారు. డ్రైవర్లు ఎలక్ట్రిషన్ కరోబార్ బిల్ కలెక్టర్ గా పనిచేస్తున్న కార్మికులందరికీ కనీస వేతనం 19000 ఇవ్వాలని స్వీపర్లకు 15,600 పంప్ ఆపరేటర్లు సహాయక కార్యదర్శులు గా నియమించాలని అన్నారు. రోజుకి 8 గంటలు పదింటి నాలుగు వారంతపు సెలవులు,పండగ సెలవులు,జాతీయ అర్జిత సెలవు దినంగా అమలు చేయాలని అన్నారు. పంచాయతీలకు జనాభాలను బట్టి బడ్జెట్ లో నిధులు కేటాయిస్తామని, కొత్త చట్టం రూపొందించి పటిష్టం చేస్తున్నామని వేతనాలను పెంచి వారికి ప్రత్యేక తరహాలో నిర్ణయాత్మకమైన ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చిందని తెలిపారు. జీవో నెంబర్ 60 ప్రకారం నిర్ణయించిన వేతనాలు అమలు కావడంలేదని పేర్కొంది పంచాయతీలో పెరుగుతున్న జనాలను అనుగుణంగా కొత్త నియామకాలు చేసుకుంటూ పాత కార్మికుల వేతనాలే కొత్త వారికి పంపకాలు చేస్తున్నారని వివరించారు. ప్రభుత్వానికి అధికారులకు అనేక విజ్ఞప్తుల చేసిన కూడా సమస్యలు పరిష్కారం కాకపోవడంతో సమ్మెకు వెళ్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో,%జ×ుఖ% దామరచర్ల మండల నాయకులు సైదులు, తెలంగాణ గిరిజన సంఘం కుర్ర శివ నాయక్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మాజీ ఎంపీటీసీ సర్వయ్య, సక్రు,మధు,వెంకమ్మ,అంజమ్మ,సుశీల, కొమ్ము బంగరీ, సైదులు,కాన్వర్ లాల్, రంగా,సైదులు తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో తల్లి పాల వారోత్సవాలు




**త్రిపురారం, ఆగస్టు 3 మనం న్యూస్:** త్రిపురారం మండలం తల్లి పాల వారోత్సవాలలి లో భాగం గా ఈ రోజు మండలం పరిధిలో గల అన్ని అంగన్వాడీ కేంద్రం లో గర్భిణీ మరియు బాలింతలకు గృహసందర్శనలు చేసి తల్లి పాల ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగింది శిశువులకు. పుట్టగానే ముర్రు పాలు పట్టించాలని. ఆరు నెలల వరకు తల్లి పాలు తప్ప ఎలాంటి ఆహార పానీయాలు తాగించరాదు అని తెలియ చేసాము ఈ కార్యక్రమం లో సూపెర్వైజర్ ఫరిదా బేగం. మరియు అంగన్వాడీ టీచర్లు హెల్త్ %ూచీవీ% లు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# తల్లిపాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం... సీడీపీఓ చంద్రకళ



**వేములపల్లి ఆగస్టు2( మనం న్యూస్):** తల్లి పాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యమని అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లి ముర్రుపాలు పట్టించడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుందని సీడీపీఓ చంద్రకళ అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా ఆగస్ట్ 1 నుంచి 7వ తేదీ వరకు మండల పరిధిలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో ఈ కార్యక్రమం నిర్వహించబడు తుందన్నారు. బుధవారం మండలంలోని బుగ్గబాయిగూడెం గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. అదేవిధంగా శెట్టిపాలెంలోని ఇటిక్యాల-2 అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి టీచర్ నక్క సుభద్ర ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ సునీత, పోషన్ అభియాన్ రమణి, అంగన్వాడీ టీచర్ రోజా, పల్లె దవాఖాన డాక్టర్.రోహిత్ రెడ్డి, ఏఎన్ఎం ప్రమీల, జయమ్మతదితరులు పాల్గొన్నారు.

# తేజావత్ హరినాయక్ నివాళులు

**త్రిపురారం, ఆగస్టు 3 మనం న్యూస్:**

త్రిపురారం మండలం లోక్య తండా గ్రామంలో పార్థివదేహానికి నివాళు లు అర్పించిన నిడమానూరు మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి త్రిపురారం మండలం లోక్య తండా గ్రామం కి చెందిన ఈరోజు ఉదయం గుండెపోటుతో మరణించడంతో వారి పార్థివదేహానికి పూలమాలవేసి, నివాళులు అర్పించిన లినిడమానూరు మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ హనుమంతు నాయక్ బొర్రాయిపాలెం సర్పంచ్ సైదులు, సుర్త తండా సర్పంచ్ సుశీల్ నాయక్, కాంతారావు ధను నాయక్, బగ్గు నాయక్, హనుమంత్ నాయక్, దాసు, జాను, రాజు, లాల్, ఆజి నాయక్, తదితరులు పాల్గొన్నారు.